




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం

బాపట్ల

గురువారం | 18 సెప్టెంబరు 2025 | పేజీలు 8






## నూతన జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన మాగుంట, దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును బుధవారం ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వారు కలెక్టర్‌తో చర్చించారు.

# మహిళలే సమాజానికి పునాదులు

**మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబానికి బలం**

**ప్రధాని 75వ పుట్టినరోజు సందర్భంగా 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్'కి శ్రీకారం**

**అక్టోబర్ 2 వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహణ**

**జిజిహెచ్‌లో ప్రారంభించిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ రాజాబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కుటుంబంలో మహిళా ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుంటుంబం సమాజంలో బలంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్నీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించు కోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తన 75వ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు మహిళలు, పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించి నిర్వహించనున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం ఒంగోలు జిజిహెచ్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు.

### మహిళలు శ్రద్ధ ఉంచాలి: ఎంపి మాగుంట

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట





శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో స్త్రీ శక్తివంతురాలు అయితే ఆ కుటుంబాన్ని బలంగా తీర్చిదిద్దడంతో పాటు సమాజంలో ఆ కుటుంబం బలంగా ఉండేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

### మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం బాగుంటే ఆ కుటుంబం బాగుంటుందన్న ఉద్దేశ్యంతో మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ద్వారా వైద్య పరీక్షలకు శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర్లు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, స్టేట్ నోడల్ అధికారి శ్యామల, జిజిహెచ్ ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హర్షవర్ధన్‌రాజును బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

## మహిళా సాధికారతే కూటమి లక్ష్యం

**ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో 'సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్'**

**కూటమి శ్రేణుల సమక్షంలో ఘనంగా దేశ ప్రధాని జన్మదిన వేడుకలు**




8 లో...






## నగరం జలమయం

బుధవారం ఉదయం గంట పాటు కురిసిన భారీ వర్షానికి ఒంగోలు నగరం జలమయం అయ్యింది. నగరంలోని ప్రధాన రహదారులపై వర్షపు నీరు భారీగా చేరింది. ఆర్టీసి బస్టాండ్, మస్తాన్ దర్గా, కర్నూల్ రోడ్డు, సంతపేట, అంజయ్య రోడ్డులతో పాటు పలు ప్రధాన రోడ్లుపై వర్షపు నీరు తానందమాడింది. వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గింది.

## బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై చర్చించిన మంత్రుల బృందం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని ఆహ్లాదకరమైన సూర్యలంక బీచ్‌లో సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు అద్భుతమైన బీచ్ ఉత్సవం నిర్వాణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో మంత్రుల బృందం రాష్ట్ర సచివాలయంలో సమగ్రంగా చర్చిస్తున్నది. ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల అనుసంధానంగా నిర్వహించబడుతున్న నేపద్యంలో ఈ వేడుకలను ఎంతో విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యం ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్, ఇతర శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలతో మరియు బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ సూచనలతో నిజాంపట్నం మండలంలోని కూచినపూడి గ్రామంలో బుధవారం మోర్ల జయరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేకును కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అడవులదీవి గ్రామంలో అలపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేపల్లె రెడ్ క్రాస్ వారిచే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు (బాబు), రమేష్ చంద్రబాబు, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘువందన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనతా పార్టీ ఆధ్వర్యంలో...



వేమూరు (భట్టిప్రోలు)మేజర్ న్యూస్: దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వేమూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మోడీ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మంద జనార్ధన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుం దన్నారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎల్లమాటి దాసు.మండల పార్టీ అధ్యక్షులు వెలివెల సాంబశివరావు, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు,ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్టీ కాలనీలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్నా స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యవసర సరుకులు సులభాంతరం మరియు పారదర్శకం తో అవుతుందని టిడిపి నాయకుడు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కూచినపూడి ఎస్టి కాలనీలో ఆయన ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేదలకు అందించేనిత్యవసర సరుకులు పారదర్శకంగా జరగాలన్న ఉద్దేశంతో స్మార్ట్ కార్డులు ఏర్పాటు చేసిందన్నారు. లబ్దిదారులు రాష్ట్రంలో ఏ జిల్లాలోనైనా ఈ స్మార్ట్ కార్డుల ద్వారా సరుకులు తీసుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వేణు, టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, సాగునీటి సంఘాల అధ్యక్షుడు కొలసాని శ్రీనివాసరావు, డీలర్లు కరిముల్లా, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## దూర ప్రాంతాలకు బస్సులు నడపాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: తీర ప్రాంతమైన రేపల్లె డిపో నుంచి దూర ప్రాంతాలకు బస్సులు నడపాలని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు ఆర్టీసీ ఎం డి ద్వారకా తిరుమలరావు ను కోరారు. బుధవారం డిపో ను సందర్శించిన ఎండికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యడ్లపల్లి మాట్లాడుతూ ఎన్ హెచ్ 216 పూర్తయింది కనుక విశాఖపట్నం రాజమండ్రి తిరుపతి బస్సులను నడపాలని కోరారు అదేవిధంగా స్త్రీ శక్తి పథకం ద్వారా అదనంగా బస్సులను ఏర్పాటు చేయాలని లేని యెడల ప్రత్యేకమైన బస్సులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటి సాంబశివరావు,జవహర్, వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'రాష్ట్రీయ పోషణ మాసం'



వేటపాలెం, మేజర్‌న్యూస్: 8వ రాష్ట్రీయ పోషణ మాసం 2025 కార్యక్రమాన్ని వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేటపాలెం ఎంపీడీవో ఎం.రాజేష్ బాబు, సిడిపిఓ టి.రూస్సీ, డాక్టర్ స్వాతికిరణం, డాక్టర్ హర్షవర్ధన్ మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జెవి సుబ్బయ్య, సిహెచ్ఓ దయామణి, ఎస్టియుపి ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీమతి అరుణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అనే స్లోగన్‌తో కార్యక్రమంలోని అంశాల్ని వివరించారు. ఇందులో స్థూలకాయం నివారణ బాల్య దశ సంరక్షణ, విద్య, శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, పురుషుల భాగస్వామ్యం వివిధ శాఖల సమన్వయంతో సమగ్ర పోషణకు బలమైన అడుగు వేయాలని హాజరైన తల్లులకి చెప్పడమైనది. ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకము మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ద్వారా అర్హులైన గర్భిణీ స్త్రీలకి మొదటి కాన్పుకి రూ. 5వేలు, రెండో కాన్పులో ఆడపిల్ల పుట్టిన గర్భిణీ స్త్రీకి రూ. 6వేలు ఆర్థిక సహాయం వారి బ్యాంకు ఖాతా నందు ఆన్లైన్ ద్వారా అందజేయబడు తుందని ఇందులో గర్భిణీగా మొదటి కాన్పుకి ఆరోగ్య కేంద్రం నందు నమోదైన ఆరోగ్య పరీక్షలు అనంతరం రూ. 3వేలు, జనన నమోదు, మొదటి విడత టీకా నమోదు తదితర విషయాల గురించి తెలియచే శారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పుష్ప వల్లి, శివజ్యోతి, హెల్త్ సుధాకర్, మార్తమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లి పాలు బలమైన పోషకాహారం: సిడిపిఓ



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: తల్లిపాలు బిడ్డలకు బలమైన పోషకాహారంగా పనిచేస్తాయని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి ఏ లక్ష్మీదేవి అన్నారు. బుధవారం యడ్లపల్లి ప్రాథమిక వైద్యశాల ఆవరణలో పోషణ మాసోత్సవ కార్యక్రమం జరిగింది. చుండూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి, వైద్యాధికారి శ్రీనిధి,అమీర్ లు గర్భవతులకు తల్లులకు ఆరోగ్య విషయాల గురించి వివరించారు. లక్ష్మీదేవి మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలకు తల్లిపాల తోపాటు బలమైన పోషకాహార అందించాలన్నారు. గర్భవతులు వైద్య సహాయం తీసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఇచ్చే పోషకాహా రాలను తీసుకోవాలన్నారు. వైద్య అధికారులు శ్రీనిధి, అమీర్ లు మాట్లాడుతూ పిల్లల ఉబకా యం రాకుండా చిరుధాన్యాలతో కూడిన పదా ర్థాలను అందించాలన్నారు. పిల్లలు ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహాత పడతాయి అన్నారు.బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అన్నారు. పోషణ మసోత్సవాల సందర్భంగా పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమమును పిల్లల తల్లిదం డ్రులు సిడిపిఓ లక్ష్మీదేవి వైద్యాధికారులు శ్రీనిధి అమీర్‌ల చేతుల మీదుగా అంగన్వాడి కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ంలో ఎం ఎల్ హెచ్ పి ప్రశాంతి,హెచ్ వి దమనం,ఏఎన్ఎం శివలక్ష్మి,శ్రీలక్ష్మి,సూపర్వైజర్ వలి భాస్కర్, అంగన్వాడి కార్యకర్తలు చెంచు లక్ష్మి,మహాలక్ష్మి, భ్రమరాంబ ,శివ పార్వతి, గర్భవతులు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విన్నర్స్‌గా నిలిచిన విద్యార్థులు



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు రాష్ట్ర స్థాయి 10వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని విన్నర్స్‌గా నిలిచారు. అనంతపురం జిల్లా, రామాపురం మండలం, బత్తులపల్లిలో రాష్ట్ర స్థాయి 10వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు తలపడేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఇక్కడే శిక్షణ పొందారు. బుధవారం గెలుపొందిన క్రీడాకారులను అభినందించేందుకు పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సజీవ, కరస్పాండెంట్ సిస్టర్ సూనాలు మాట్లాడుతూ మొదటిసారిగా పాఠశాలలో క్యాంపు నిర్వహించటం, రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యార్థులు పోటీపడి విజయం సాధించటం ఆనందంగా ఉందన్నారు. క్రీడల్లోనేగాక చదువులోనూ ఘన విజయం సాధిస్తున్నారంటూ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్ష కార్యదర్శులు ఇ. శివశంకర్, వై. శ్రీనివాసరావు, పాఠశాల సెక్రటరీ షేక్ మీరావలి, కోచ్ జోనా నాయక్, పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు వైవి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు



కురిచేడు, మేజర్‌న్యూస్: బ్రహ్మదేవుని పుత్రుడు, విశ్వరూప శిల్పి, సకల వృత్తులకు ఆది గురువు శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు కురిచేడులో బుధవారం ఘనంగా నిర్వహించబడినవి. ప్రతి కళకు వృత్తికి ఆయనే గురువు. ప్రతిరూపం ఆయన ఊహా చిత్రం నుండి వెలుబడినవే అలాంటి ఆది గురువు జయంతి ఉత్సవాలుస్థానిక శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు జరిగాయి. ఆలయంలో వేంచేసి యున్న శ్రీ గాయత్రి సమేత విశ్వకర్మ భగవానుల విగ్రహాలకు ఉదయమే పంచామృత అభిషేకాలు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి పూజ మండపారాధన పూజలు చేశారు తదుపరి విశ్వకర్మ యజ్ఞక్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. చివరిగా పూర్ణాహుతి అన్న సంతర్పణ కార్యక్రమాలను చేశారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



## అడవులదీవిలో మెగా రక్తదాన శిబిరం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధకుడు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు మండలంలోని ఆర్యవైశ్య యువ నాయకుడు అలపాటి శ్రీను ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ ప్రాంగణంలో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరంలో గ్రామంలోని యువత పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం గ్రామంలో శివాలయం ఎదురుగా డీజే సౌండ్‌లతో ఏర్పాటు చేసిన కేకును కత్తిరించి పేదలకు పండ్లు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## బీచ్ వాలీబాల్ రాష్ట్ర జట్టుకు దినేష్ రెడ్డి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా బాపట్ల మండలంలోని ముత్తాయపాలెం జడ్పి హైస్కూల్ లో 16.9.25న జరిగిన బీచ్ వాలీ బాల్ సెలెక్షన్స్ లో అండర్ -14 విభాగంలో యాజలి జడ్పి హైస్కూల్ విద్యార్థి పి.దినేష్ రెడ్డి ప్రతిభకనబరచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు జడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. సుగుణమణ తెలిపారు. త్వరలో బాపట్లలోని సూర్యలంక బీచ్ లో జరిగే బీచ్ వాలీ బాల్ లో రాష్ట్రస్థాయిలో పాల్గొంటాడని తెలియజేశారు. విద్యార్థి దినేష్ రెడ్డిని,ప్రధానోపాధ్యాయులు సుగుణ మణి, వ్యాయామోపాధ్యాయురాలు ఎం. మెర్సీని , ఉపాధ్యాయిని. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బోడే నాయక్ తాండ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవ డంతో నందికొ ట్కూరు గ్రామానికి చెందిన రాజేష్‌కు తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీశైలం వైపు వెళ్తూ ఉండగా ఈ ప్రమాదం చోటుచేసు కుంది. అదే దారిలో వెళ్తున్న సుండి పెంట గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి నాయకుడు ఒట్టి వెంకటరెడ్డి తన మిత్రబృందంతో కలిసి క్షతగాత్రుడిని పెద్దదోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యులు, వైద్య సంజీవ్ ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో కర్నూల్ వైద్యశాలకు తరలించారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుక





పంగులూరు, మేజర్‌న్యూస్: విశ్వానికి మూల విరాట్ అయిన విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారని మండల తసిల్దార్ పి సింగారావు అన్నారు. మండలంలోని రేణింగ వరంలో పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ యజ్ఞోత్సవం పండుగ ఘనంగా నిర్వహించారు. ముందుగా గాయత్రి సమేత విశ్వకర్మ భగవాన్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించి, యజ్ఞం నిర్వహించారు. పలువురు దంపతుల సమ్మెతంగా యజ్ఞ కార్యక్రమంలో పీఠలపై కూర్చొని పూజలు చేశారు . మండల విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, ఇతర వర్గాలు వారు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తాసిల్దార్ సింగారావు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు సంఘానికి కమ్యూనిటీ హాలును మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించి త్వరలోనే స్థల పరిశీలన చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందించి అవార్డులు పొందిన పెద్దలు బ్రహ్మశ్రీ అయినాల నాగేశ్వరావు, బొల్లాపల్లి శ్రీనివాసులకి, వెంకటా పురం ఆచారి, కళాకారులు మచ్చ రామాంజనే యులు, వంగవోలు నాగేశ్వరరావు (బోదవాడ)లకు తాసిల్దార్ సింగారావు చేతుల మీదుగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, సంఘ గౌరవ అధ్యక్షులు తక్కెళ్ళ పాటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి టి నాగేంద్ర ప్రసాద్, కోశాధికారి రావినూతల శ్రీనివాసులు, కాజన అప్పయ్య, మేడూరి నాగేశ్వరరావు, మురికిపూడి ఓంకారశర్మ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి



పొదిలి, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్వకర్మ,గాయత్రి దేవి నూతన నిర్మాణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వేదపండుతులు మంత్రోచ్చరణ మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ ధ్వజాన్ని ఏగురవేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక విరాట్ నగర్ లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్దకుడా ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వకర్మ ధ్వజాన్ని ఏగురవేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా కార్యదర్శి వినుకొండ శ్యామల మల్లికార్జున, నాయకులు నూతక్కి నాగేశ్వరరావు, చంద్ర, ఆరికట్ల ప్రసాద్, నారాయణ, భద్రం, గుత్తికొండ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పి. నాయుడుపాలెంలో ఫాగింగ్ నిర్వహణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం లోని పి నాయుడుపాలెం గ్రామపంచాయితీ నందు గ్రామంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా గ్రామం మొత్తం ఫాగింగ్ చేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూరాకుల కరుణాకర్ రెడ్డి మరియు ,గ్రామ నాయకులు కూరాకుల అంజి రెడ్డి, గోరంచ్చు తిరుపతి స్వామి, అలుగుండ్ల శ్రీనివాస్, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు కూరాకుల సుబ్బారెడ్డి, గ్రామ సచివా లయం పంచాయితీ కార్యదర్శి పి.శంకర్, గ్రామ రెవెన్యూ అధికారి నారపు రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు నిరంతర ప్రక్రియ: ఈఆర్ఓ



దర్శి మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా నందు చేర్పులు, మార్పులు నిరంతరప్రక్రియ అని దర్శి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యస్ జాన్సన్ పేర్కొన్నారు. దర్శిలోని తహశీల్దారు వారి కార్యాల యంలో బుధవారం అన్ని పొలిటికల్ పార్టీ ప్రతి నిధులతో దర్శి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యస్ జాన్సన్ అధ్యక్షతన సమావేశము నిర్వహి ంచారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటు హక్కు పొందాలని, మరణించిన వారి ఓటు తొలగిం చాలని తెలిపారు. తహసీల్దార్ యమ్. శ్రావణ్ కుమార్ త్వరలో ఓటరు జాబితాతో ఇంటింటి సర్వే జరుగుతుందని అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని బూత్ లెవల్ అధికారులకు సహకరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం వారీగా బూత్ లెవల్ ఏజంట్లను ప్రతి పోలింగ్ కేంద్రాలకు నియమించాలని ఎలక్షన్ కమీషన్ ఆదేశించి నందున అందరు బూత్లెవల్ ఏజంట్ లను నియమించవలసినదిగా కోరారు. అన్ని రాజ కీయపార్టీల ప్రతినిధులు, అయిదు మండలాల తహశీల్దార్లు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భార్యను క్రూరంగా హింసించిన కేసులో నిందితులను ఇరవై నాలుగు గంటల్లో పట్టుకుంటాం

**విలేకరుల సమావేశంలో సిఐ టి.వెంకటేశ్వర్లు**



పొదిలి, మేజర్‌న్యూస్: భార్యను క్రూరంగా హింసించిన కేసు లో ముద్దాయిలను 24 గంటల్లో పట్టుకుంటామని సిఐ టి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాల యంలో తర్లుపాడు మండ లం కలుజువ్వలపాడు గ్రామంలో జరిగిన సంఘటనపై విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. తర్లుపాడు మండలం కలుజ్వులపాడు గ్రామంలో భార్యను పందిరి గుంజలకు కట్టి అతి కుర్రంగా హిసించిన వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ సంఘటనలో అతనికి సహకరించిన వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని చెప్పారు. నిందితుడిని ఇరవై నాలుగు గంటల్లో అరెస్ట్ చేస్తామని ప్రస్తుతం పరారీ ఉన్నాడని అతనికి ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి గాలిస్తున్నమని తెలిపారు.జిల్లా ఎస్పి హర్షవర్ధన్ ఆదేశాలమేరకు సోషల్ మీడియా లో వచ్చిన విషయం తెలుసు కున్న వెంటనే స్పందించి మహిళ వద్దకు వెళ్ళి ఆమెను స్వయంగా వైద్యశాలకు తీసుకపోవడం జరిగిందన్నారు.ఇటువంటి సంఘటన పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## నేడు చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈనెల 18వ తేదీ గురువారం 11 గంటలకు చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ యద్దన పూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు కోఆప్షన్ సభ్యులు హాజరుకావాలని, మండల స్థాయి అధికారులు అందరూ వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కే రాఘవేంద్ర కోరారు.

## ప్రతి భారతీయుడికి స్ఫూర్తి ప్రధాని నరేంద్రమోడీ

**దేశాన్ని మహాశక్తిగా నిలిపిన మహోన్నత వ్యక్తి మోడీ**

**నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, మేజర్‌న్యూస్: సంఘర్షణలతో ముందుకు సాగుతూ, సేవతో జీవితం గడుపుతూ, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తూ భారత్‌ను మహాశక్తిగా నిలిపిన మహానేత నరేంద్ర మోడీ అని దేశానికి వరప్రసాదం అని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ లక్ష్మీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన అసమాన నాయకత్వాన్ని కొనియాడారు. మోడీ దూరదృష్టి వలన భారత్ నేడు ప్రపంచ వేదికపై గర్వంగా నిలుస్తోంది. భారత్‌ను విశ్వగురుగా నిలపాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న మోడీ కి మరింత ఆయురారోగ్యాలు కలగాలని, దేశాన్ని ఇంకా ఎన్నో శిఖరాలకు తీసుకెళ్లాలని డాక్టర్ లక్ష్మి ఆకాంక్షించారు. మోడీ కేవలం నాయకుడు మాత్రమే కాదు ప్రతి భారతీయుడి గుండెల్లో ఒక స్ఫూర్తి, ఒక ఆరాధ్యుడు, ఒక జాతిపిత స్థాయి నాయకుడు. ఆయన నాయకత్వంలోనే భారత్ ప్రపంచానికే మార్గదర్శకత్వం వహిస్తుందని నమ్ముతున్నాను అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గర్వంగా పేర్కొన్నారు.

## పరిశుభ్రతపై అవగాహన కల్పించిన డాక్టర్ రమేష్




దర్శి,మేజర్‌న్యూస్:కృషి విజ్ఞాన కేంద్రంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమం యొక్క ప్రతిజ్ఞను సిబ్బంది అందరి చేత చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నేటి నుండి అక్టోబర్ 2 దేశవ్యాప్తంగా చేపట్టబోతున్నట్లు వివరించారు. తద్వారా పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రభుత్వ అధికారులు మరియు పౌర సమాజం కలిసి స్వచ్ఛందగా కార్యక్రమాలలో పాల్గొని, శ్రమదానం చేస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో కెవికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: ఎస్ఐ



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ప్రధాన రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్సై మేదరమెట్ల పట్టాభి రామయ్య తెలిపారు ఇందులో భాగంగా మండలంలోని పుట్ట వారి పాలెం నుండి వినుకొండ వైపు వెళ్లే రహదారిలో వెల్లలచెరువు, అడవిపాలెం గ్రామాల వద్ద రోడ్డుపై బార్కెట్లు ఏర్పాటు చేసి వాటిపై రేడియో స్టిక్కరింగ్ ఏర్పాటు చేసినట్లు రాత్రి వేళల్లో వాహన చోదకులకు అర్థమయ్యే రీతిలో చర్యలు చేపట్టినట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు మండలంలోని అన్ని ప్రధాన రహదారులపై ప్రత్యేక బారికట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్ న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా బిజెపి అధికార బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు స్థానిక విశ్వనాథపురం నుండి పెద్ద బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఆమె ప్రధాని మోడీ జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పెద్ద బస్టాండ్ సెంటర్లో పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు మాగులూరి రామయ్య, సయ్యద్ బాషా, షేక్ రఫీ, ఆకుపాటి లక్ష్మణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎంపీ కలసిన టిడిపి నాయకులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు నీటి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు ఎంపీ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెన్న పాపిరెడ్డి గండి చెరువుకు ఈ మధ్యలో కురిసిన వర్షాలకు గండి చెరువు పూర్తిగా నిండి అలుగు పారడం జరిగిందని. అయితే గండి చెరువు కు మధ్యలో చిన్న లీకేజీ ఏర్పడడంతో గండి చెరువులో నీరు వృధాగా పోతుందని నీటి సంఘం అధ్యక్షులు, రాయవునేని, సుందరయ్య. నీటి సంఘం వైస్ చైర్మన్. అమ్మి రెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి. అమ్మిరెడ్డి .మల్లారెడ్డి. ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. గండి చెరువు గురించివివరించారు. వెన్న పాపిరెడ్డి గండి చెరువు కు మరమత్తులకు నిధులు కేటాయించాలని కోరారు. స్పందించిన ఎంపీ. మా గుంట శ్రీనివాస్ రెడ్డి నిధులు కేటాయిస్తానని. వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## మాగుంటను సత్కరించిన నేతలు

దొనకొండ, మేజర్‌న్యూస్: గత ఐదు సంవత్సరాలగా దొనకొండలో ఎక్స్ ప్రెస్ రైలు అగాక ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందుల గుర్తించి ఎక్స్ ప్రెస్ రైళ్ల నిలుపుదల కు ఎంతో కృషి చేసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డినీ దొనకొండ మండలతెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మోడీ ఆంజనేయులు దొనకొండ ఎయంసి డైరెక్టర్ శృంగారపు నాగ సుబ్బారెడ్డి ఒంగోలులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా బుధ వారం కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. చారి, బాబు తదితరులు పాల్గొన్నారు.



## పోషణ మాసం ఉత్సవాల పోస్టర్‌ను విష్కరించిన ఎమ్మెల్యే

కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించేలా 8 వ రాష్ట్రీయ పోషణ మాసం 2025 ఉత్సవాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరుగు కార్యక్రమాల పోస్టర్ ను కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. రాష్ట్రీయ పోషణ మాసం ఉత్సవాలలో భాగంగా స్థూలకాయ నివారణ, శిశు, చిన్నపిల్లల ఆహారాల అలవాట్లు, డిజిటలైజేషన్ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కనిగిరి ప్రాజెక్టు సిడిపిఓ పి.సరోజినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, హెచ్ఎమ్ పాడు మండల పార్టీ అధ్యక్షులు ఎస్‌టిఆర్, నాయకులు పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, మన్నం సుబ్బయ్య, అహ్మద్, కిషోర్, ఓబుళరెడ్డి ,సూపర్వైజర్లు పార్వతి, సుమతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: అసంక్రమిత వ్యాధు లురాకుండా మహిళ లు ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక ఏరియా హాస్పిటల్ లో స్వస్థనారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసనసభ్యులు వేగేశననరేంద్ర వర్మ కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం క్రింద 18 సంవత్సరాలు నిండిన మహిళ లందరూ తప్పని సరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వైజాగ్‌లో ప్రారంభిస్తున్నారని ఆయన చెప్పారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్2వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఆశా వర్కర్లు,ఎ.ఎన్.ఎం.లు ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ పరీక్షల పై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలని ఆయన చెప్పారు. వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచన మేరకు మందులు వాడుకోవాలని ఆయన చెప్పారు. .బాపట్ల శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళల కోసం అన్ని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయించు కోవాలని ఆయన చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం మహిళలు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన వేడుకల్లో ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశ రాజకీయాలలో ఆయనను కోట్లాదిమంది ఆరాధ్య దైవంగా భావిస్తారు. ఆయన దేశభక్తికి తిరుగులేదని కుటుంబంతో సహా సర్వస్వాన్నీ త్యాగం చేసి దేశాన్ని అగ్రరాజ్యంగా మార్చేందుకు అహర్నిశలూ చేస్తుంటారని వారు భావిస్తుంటారు. ఆయనెవరో కాదు. పదమూడేళ్లు గుజరాత్ ముఖ్య మంత్రిగా బాధ్య తలను నిర్వర్తించి, గత పదకొండు సంవత్సరాలుగా దేశ ప్రధానిగా వ్యవహరిస్తున్న నరేంద్ర దామోదర్ దాస్ మోదీ దేశ రాజకీయాల పైనే కాదు ప్రజల మనోభావాలపై కూడా బలమైన ముద్ర వేసిన మోదీ 75 ఏళ్లు పూర్తి చేసుకుని బుధవారం 76వ పడిలో అడుగుపెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, గిద్దలూరు జడ్పిటిసి మధుసూదన్ రావు, గిద్దలూరు టిడిపి మండల అధ్యక్షులు మార్తాలసుబ్బారెడ్డి, బీజేపీ నాయకులు రాష్ట్ర మోర్చా కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా,గిద్దలూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొప్పుల నరసింహులు, గిద్దలూరు రూలర్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వర్ర ఆంజనేయులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.




## గుంటుపల్లి చందుకి విశ్వకర్మ సేవా అవార్డు అందజేత

మార్టూరు, మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి సందర్భముగా చెన్నపురి తెలుగు విశ్వకర్మ సమాజం చెన్నైలోని తాదం కుప్పం బ్రహ్మం గుడి ప్రాంగణంలో విశ్వకర్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్టూరు అమ్మ ఆశ్రమం సేవలను గుర్తించి అధ్యక్షుడు గుంటుపల్లి చెందుకు విశ్వకర్మ అవార్డును బహుకరించారు. చెన్నైలోని తెలుగువారు మా సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతి మానవాళి విశ్వకర్మ సిద్ధాంతాలే మార్గదర్శం: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, బాపట్ల శాసనసభ్యులు వేగేశిన నరేంద్ర వర్మ రాజు కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలోని ప్రజలకు, అధికారులకు, వివిధ విశ్వకర్మ సంఘం నాయకులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఏ యుగంలోనైనా విశ్వకర్మ వారి కృషి నుండి దేశం ముందుకు వెళుతుందని, రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ కుల వృత్తుల వారి అభివృద్ధికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అనే పథకాన్ని తీసుకువచ్చారని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాలో అమలు చేస్తూ విశ్వకర్మ కుల వృత్తులు చేసే వారికి బ్యాంకు రుణాలు అందజేసి, వారి అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తామని, ఈ అవకాశాన్ని విశ్వకర్మ కుల వృత్తుల వారు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశిన నరేంద్ర వర్మ రాజు, ఇంచార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, రేపల్లె సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి.శివ నాగేశ్వరరావు,జిల్లా అధికారులు, విశ్వకర్మ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులు పనితోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుధ్య కార్మికులు పనితో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం సౌభాగ్యంగా ఉంటుం దన్నారు. మునిసిపల్ కార్మికులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు ఇచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికుల సేవ కారణంగానే పట్టణ పరిధిలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారని తెలిపారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం బాగుం డాలని వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకుని వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలన్నారు. మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి నేతృత్వంలో సఫాయి మిత్ర సురక్ష శిబిరం నిర్వహించబడింది. సుమారు 170 మందికి బి.పి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫణికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, టిపిఎస్ సువర్ణ కమార్, హెల్త్ అసిస్టెంట్ చేన్నకేశవులు, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, అర్బన్ ప్రాధమిక కేంద్రాల వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీన నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకలు, సినీసంగీత విభావరి నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకల బ్రోచర్‌ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావు తెలుగు సినిమా కళామతల్లికి రెండు కళ్ళులాంటి వారిని అన్నారు. అక్కినేని నాగేశ్వరరావు, ఘంటసాల మాస్టర్ సారధ్యంలో వచ్చిన అనేక పాటలు నేటికీ ఆపాతం మధురాలగా మిగిలిపోయాయని అన్నారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కల్లగుంట కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా ఒంగోలు సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ ఆవరణలో సాయంత్రం 20వ తేది శనివారం సాయంత్రం 6గంటల నుంచి అక్కినేని నాగేశ్వర రావు నటించిన సినిమాలలో నుంచి మధుర గీతాలతో ప్రముఖ గాయని గాయకులతో సినీ సంగీత విభావరిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో అక్కినేని కళాపరిషత్ గౌరవఅధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ, అధ్యక్షులు కల్లగుంట కృష్ణయ్య, ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సింగరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర







కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన పంటి వైద్య సేవలను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడి 75వ జన్మదినం సంధర్భంగా పామూరు బస్టాండ్‌లో బిజెపి నాయకులతో కలిసి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందిరాకాలనీకి చెందిన కొమ్మిరెడ్డి వెంకట కొండయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చంద్రన్న ప్రమాద భీమా క్రింద మంజూరైన రూ.5లక్షల చెక్కును లబ్దిదారురాలు జయమ్మకు ఎమ్మెల్యే అందజేశారు.

**అధికారులు బాధ్యతతో పని చేయాలి..**

అధికారులు బాధ్యతతో పని చేయాలనీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు .మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల్లో రహదారులు, మంచినీటి సమస్య, విద్యుత్ సమస్యలను ఎంపిటీసిలు సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. శాఖల వారీగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎంపిపి డి ప్రకాశం, జడ్పిటీసి ఎమ్ కస్తూరిరెడ్డి, డీఎల్డివో శ్రీనివాసరెడ్డి, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్,ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, బిజేపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, వైద్యశాల సూపరిండెంట్ వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ మహర్షి మనందరికి మార్గదర్శి

## జయంతి వేడుకల్లో జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులకు సమాజంలో ఎల్లప్పుడూ విశేష గౌరవం ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పేర్కొన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తుశాస్త్ర పితామహుడుగా గౌరవింపబడే విశ్వకర్మ మహర్షి మనందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.జ్యోతి, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర రావు, విశ్వ బ్రాహ్మణ సంఘాల నాయకులు ఏలూరి కోటేశ్వరరావు, పి.ఎస్. బాబు, ఆదిమూలం సుబ్బారావు పాల్గొన్నారు. ప్రకాశం భవనంలోనూ విశ్వకర్మ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్‌తో పాటు డీఆర్వో బి. చిన ఓబులేసు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.

## విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: విశ్వ సృష్టికి, సమస్త వృత్తులకు మూలకారకుడైన విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రజలందరికీ దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిశుభాకాంక్షలు తెలిపారు.సహస్ర కళలకు, నైపుణ్యాలకు అధిపతి అయిన విశ్వకర్మ ఆశీస్సులతో మీరు, మీ కుటుంబ సభ్యులు మీ మీ వృత్తులలో విజయవంతంగా రాణించాలని డాక్టర్ లక్ష్మి ఆకాంక్షిచారు. విశ్వకర్మ మీకు శ్రేయస్సును, అభివృద్ధిని అనుగ్రహించాలని కోరుకుంటున్నాట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గంలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజురైన 394 మందికి 2 కోట్ల 23 లక్షల 93 వేల రూపాయల మరో 4 రోజుల్లో ఎమ్మెల్యే బి. ఎన్.విజయ్‌కుమార్ లబ్ధిదారుల ఇంటి వెళ్లి అందచేయనున్నారు. బుధవారం చీమకుర్తి మండలంలోని 25 గ్రామాలలో 67 మందికి 42 లక్షల 90,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందచేసి గ్రామాలలో వున్నా సమస్యల గురించి తెలుసుకుంటూ సిసి రోడ్డు, సైడ్ డ్రైన్స్ లను ఎమ్మెల్యే బియన్ విజయకుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, తక్కెల్లపాటి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్, మండల సెక్రటరీ ఇ.ఏడుకొండలు, గొల్లపూడి సుబ్బారావు, రావిపాటి రాంబాబు మన్నం శేషయ్య, డిసి ప్రెసిడెంట్ దొడ్డా వెంకట్రావు, జనసేన నాయకులు తాతినేని రాము,పుట్టా బ్రహ్మయ్య, వేల్పుల శ్రీనివాసరావు, దొడ్డా సుబ్బారావు, బొడ్డు రామారావు, కూనంనేని శ్రీనివాసరావు, పుట్టా శ్రీనివాస్, గమిని ప్రసాద్, కరిచేటి వెంకటేశ్వర్లు, రాఘవయ్య, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మ రెడ్డి ,చందు, బొడ్డు రవి, బ్రహ్మాజీ మరియు మండల నాయకులు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో సారి ఏపి టూవీలర్ మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా దాయినేని ధర్మ ఏకగ్రీవం

**మెకానిక్‌ల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా - ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపి టూవీలర్ మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా దాయినేని ధర్మ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గండబోయిన రామకృష్ణ ఎన్నికైయ్యారు. బుధవారం నగరం లోని కొత్త కూరగాయల మార్కెట్ దగ్గర షాదీ ఖానాలో జరిగిన ఏ.పి టూవీలర్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌లు అతిథులుగా హాజరైయ్యారు. ముందుగా దాయినేని ధర్మను అభినందించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ మెకానిక్‌ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హామీ ఇచ్చారు. మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏంసి చైర్మన్ శివపురం వెంకట్రావు, జనసేన నాయకులు కంది రవిశంకర్, కమ్మసేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# హీరో నిఖిల్ సందడి

## ఘన స్వాగతం పలికిన అభిమానులు, కూటమి నాయకులు



చీరాల, మేజర్‌న్యూస్: సినీ హీరో సిధార్థ నిఖిల్ చీరాలలో సందడి చేశారు. చీరాలలో మూడు రోజుల షూటింగ్ పర్యటనలో భాగంగా యువహీరో నిఖిల్ సిద్ధార్థ్ బుధవారం అడుగు పెట్టగానే పట్టణం ఉత్సవ వాతావరణం సంతరించుకుంది. అభిమానులు, కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు హాయ్ రెస్టారెంట్ దగ్గర నిఖిల్‌కు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరిస్తూ డిజే మ్యూజిక్ నడుమ బైక్ ర్యాలీ నిర్వహించడం విశేషం. హీరోను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిఖిల్ అంటూ నినాదాలు చేశారు. నిఖిల్‌ను ఒకసారి చూడాలని, వారి సెల్ ఫోన్లుతో ఫోటోలు తీస్తూ యువతలో అపార ఉత్సాహం కనిపించింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అభిమాన సంఘాలు స్థానిక శ్రేయోభిలాషులు పాల్గొని ఘన స్వాగతం పలికారు. చీరాలలో షూటింగ్ జరుగుతుందన్న ఆనందంతో అభిమానుల్లో పండగ వాతావరణం నెలకొంది.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

- కరెంటు స్థంబాన్ని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం
- యువకుడి పరిస్థితి విషమం గుంటూరు తరలింపు
- వేటపాలెం, గాయత్రి రెస్టారెంట్ వద్ద ఘటన



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనం కరెంట్ స్థంబాన్ని ఢీ కొట్టటంతో యువకులకు తీవ్ర గాయాలై ఒకరి పరిస్థితి విషమించిన సంఘటన జాతీయ రహదారిలోని వేటపాలెం గాయత్రి రెస్టారెంట్ సమీపంలో బుధవారం జరిగింది. అందిన వివరాల మేరకు వేటపాలెం మండలం జబ్బార్ కాలనీ, మరియు వేటపాలెంకి చెందిన ఇద్దరు పదవతరగతి విద్యార్థులు ద్విచక్ర వాహనంపై గ్రౌండ్లో వ్యాయామం చేసి ఇంటికి తిరిగి వెళ్లేక్రమంలో ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ ద్విచక్ర వాహనం వేగాన్ని నియంత్రించలేక ప్రమాదవశాత్తు అదుపు తప్పి రోడ్డు వెంట ఉన్న కరెంట్ స్తంభాన్ని వేగంగా ఢీకొట్టడం జరిగింది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న కొమ్ము జయదీప్ అనే విద్యార్థి మెఖంకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి చేరుకొనగ వెనక ఉన్న మరో విద్యార్థికి స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం గమనించిన స్థానికులు వెంటనే 108 వాహనంకు సమాచారం అందించి చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.కాగా కొమ్ము జయదీప్ అనే విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏరియా వైద్యశాల వైద్యులు గుంటూరు తరలించారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను కలసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ పి. రాజాబాబును ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం ప్రతినిధులు సుమతి, ప్రసన్న, గౌరి, శ్రీదేవి, సుజాత, మోటా శ్రీను, చెంచారావు, వంశీ,చంద్రా, సందీప్, రమణారావు, రామమోహన్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోడి పుట్టినరోజు వేడుకలు

**బిజేపి డాక్టర్స్ సెల్, క్విస్ విద్యాసంస్థలు సంయుక్తంగా రక్తదాన శిబిరం**

**బ్లడ్ క్యాంపును ప్రారంభించిన సూర్య కళ్యాణ్ చక్రవర్తి**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడి 75వ పుట్టిన రోజును పురస్కరించుకుని ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోడి పుట్టినరోజు సందర్భంగా జరుగుతున్న సేవా పక్షోత్సావాలు భాగంగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డాక్టర్స్ సెల్స్ కన్వీనర్ నర్సింగరావు, క్విస్ విద్యా సంస్థలు, పేస్ ఇంజనీరింగ్ కళాశాల, ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా 75మంది విద్యార్థులు, బీజేపీ కార్యకర్తలు, మోడీ అభిమానులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో - కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి మోడీ లాంటి నాయకుడు దొరకడం మనందరి అదృష్టం అని అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యంతో ప్రధాని మోడీ ముందుకు వెళ్తున్నారని, ఆయనకు మనందం సహకరించి భారతదేశాన్ని ప్రపంచంలో గొప్ప దేశంగా చూడాలని అన్నారు. అనంతరం మాట్లాడిన మరో ముఖ్య అతిథి బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు మోడి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని, రాబోయే తరాలకి గొప్ప అవకాశాలు కల్పించి ఆర్థిక స్థితిని పెంపొందించే విధంగా, ప్రపంచంలో భారతదేశాన్ని గొప్ప దేశంగా తీర్చిదిద్దాలనే ఆయన ప్రయత్నంలో మనం అందరం భాగస్వాములం అవుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని కళాశాల సెక్రటరి సివి. రామకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరి మాకినేని అమరసింహం, యువమోర్చ అధ్యక్షులు పువ్వాడ దామోదర్, రాయపాటి అజయ్, ఆశారావు, విజయరావు, జె.రమాదేవి, యోగయ్య యాదవ్, శివాజీ యాదవ్, గరికపాటి వంశీకృష్ణ, నాయక్, రాజేశ్ వర్మ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లారీ బీభత్సం

- మద్యం మత్తులో లారీ నడిపిన డ్రైవర్
- గుండ్లాపల్లిలో శ్రీ వరలక్ష్మి ఫ్లై యాష్ బ్రిక్స్ కంపెనీలోకి దూసుకెళ్లిన లారీ
- ప్రారంభానికి సిద్దంగా ఉన్న టీ కేఫ్ ధ్వంసం
- రూ 15 లక్షలు ఆస్తి నష్టం, మద్దిపాడు స్టేషన్‌లో కేసు నమోదు
- లారీలో అక్రమ రేషన్ బియ్యం బస్తాలు గుర్తింపు





మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో బుధవారం ఓ లారీ భీభత్సాన్ని సృష్టించింది. డ్రైవర్ మద్యం మత్తులో లారీ నడుపుతూ ఆ ప్రాంత వాసులను హడలెత్తించాడు. రోడ్డు పక్కనే ఉన్న శ్రీ వరలక్ష్మి ఫ్లై యాష్ బ్రిక్స్ కంపెనీలోకి లారీ దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళితే బుధవారం మిట్ట మధ్యాహ్నం ఏపి07 టిఎఫ్ 4245 నంబరు గల లారీ మెరుపు వేగంతో గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో కనిపించింది. రోడ్డు పక్కనే ఉన్న శ్రీ వరలక్ష్మి ఫ్లై యాష్ బ్రిక్స్ కంపెనీలోకి లారీ వేగంగా దూసుకెళ్లింది. టీ కేఫ్ కోసం నిర్మించుకున్న కట్టడాన్ని లారీ ఢీ కొట్టడంతో కట్టడం పూర్తిగా ధ్వంసం అయ్యింది. మరో మూడు రోజుల్లో టీ కేఫ్ ప్రారంభానికి సిద్దంగా ఉంది. ఈ క్రమంలో ఊహించని ఈ ప్రమాదం జరగడంలో యజమాని వీరభద్రాచారి ఖంగుతిన్నాడు. సుమారు రూ 15 లక్షల మేర ఆస్తి నష్ట జరిగినట్లు అంచనాకు వచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటీని సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. ఈ క్రమంలో లారీలో ఉన్న లోడ్‌ను పరిశీలించగా రేషన్ బియ్యం బస్తాలు దర్శనమిచ్చాయి. దీంతో విజిలెన్స్ అధికారులు రంగంలోకి తీసి విచారణ చేపట్టారు. అక్రమంగా రేషన్ బియ్యం బస్తాలను తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. పూర్తి విషయాలు విచారణలో తెలియనున్నారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# మెడికల్ కాలేజీలపై జగన్ అసత్య ప్రచారాలు

**కూటమి పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట- 15నెలల్లోనే సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం**

**త్వరలోనే విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ - ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**






పల్నాడు, మేజర్‌న్యూస్: మెడికల్ కళాశాలల విషయంలో జగన్మోహన్ రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నాడని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం లేదని, ప్రజలు, ప్రభుత్వంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకున్న వారి సహకారంతో మంచి కాలేజీల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో మంత్రి గొట్టిపాటి బుధవారం పర్యటించారు. ముందుగా శ్రీ లీలావతి ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన బస్ స్టాప్‌ను ప్రారంభించారు. అనంతరం స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను ప్రారంభించి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, డ్వాక్రా మహిళలను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని వెల్లడించారు. ఒక్క ఓటు అంటూ అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థల్నీ సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 63 లక్షల లబ్ధిదారులకు ఏటా రూ.33,000 కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. సంక్షేమానికి కేరాఫ్ నేనే అంటూ గోబెల్స్ ప్రచారం చేసుకునే జగన్‌కు పేదల పెన్షన్ వెయ్యి రూపాయిలు పెంచడానికి నాలుగేళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సాను కూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరలోనే ఖాళీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తామని వెల్లడించారు. మహిళలకు మరింత సౌకర్యవంతమైన ఉచిత బస్ ప్రయాణాన్ని అందించడానికి త్వరలోనే మరో 3000 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధిలో సాగాలంటే ఇంకోసారి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకూడదని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, శ్రీలీలావతి ఫౌండేషన్ లీలావతి, కూటమి నేతలు శైలజ, నన్నపనేని రాజకుమారి, మల్లికార్జున, శ్రీధర్, పలువురు పాల్గొన్నారు.

# శామ్యూల్ జార్జికి ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్వర్గీయ డాక్టర్ సామ్యూల్ జార్జి 19వ వర్ధంతి, జార్జి స్మృతి-2025ని పురస్కరించుకొని మార్కాపురంలోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీలోని జార్జి సమాధి వద్ద సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. తీవ్ర అస్వస్థతతో హైదరాబాదులోని తన నివాసం లో విశ్రాంతి తీసుకుంటున్న కళాశాల సాంకేతిక సలహాదారు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎస్‌జి ఐటి చైర్మన్ జ్యోతి బాయ్ జార్జికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు తమ టెలి ఫోనిక్ సందేశంలో మాట్లాడుతూ అనారోగ్య కార ణాన్ని బట్టి వ్యక్తిగతంగా జార్జి స్మృతి లో పాల్గొనలేక పోతున్నానని వెనక బడిన పశ్చిమ ప్రకాశానికి విద్యను చేరువ




చేసిన గొప్ప విద్యా ప్రదాత శామ్యూ ల్ జార్జి అని,జార్జి ఆశయ సాధనలో వెనక్కి తగ్గమనీ, జార్జి విద్యాసంస్థలను ఆదర్శంగా తీర్చిది ద్దుతాం అన్నారు. ఈ క్రమంలోనే జార్జి ఇంజనీ రింగ్ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్, అటానమస్ గుర్తిం పు రావడం మరియు వ్యవస్థాపకుల ఆశీర్వాదంతో ఈ సంవత్సరము



మంచి అడ్మిషన్లు రావడం సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్.జి.ఐ. టి ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు ఈశ్వ రరావు, డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ డేనియల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ప్రసన్నకు మార్, వివి ధ విభాగాధిపతులు, జార్జి విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగు ఓదేశం పార్టీ కార్యాలయంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భగవాన్ చిత్రపటానికి టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ భగవాన్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన బోధనలు, ఆచారాలు ఇప్పటికీ ప్రజలకు మార్గదర్శకంగా ఉంటాయని ఎరిక్షన్ బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షుడు ముత్తలూరి మల్లికార్జున చారి, మండల విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు జమ్మోజు వెంకటేశ్వర చారి, టిడిపి నాయకులు వేగినాటి శ్రీనివాస్, మూడవత్ మంత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## యాంటీ ర్యాగింగ్‌పై డిఎస్పీ అవగాహన

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని డాక్టర్ సామ్యూల్ జార్జి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలోని విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. యోగాసన సదస్సుల్ ముఖ్యఅతిథిగా మార్కాపురం డివిజనల్ ఆఫీసర్ యు.నాగరాజు, మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు, సబ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఎం.రాజా మోహన్ రావు పాల్గొని విద్యార్థులకు ర్యాగింగ్ చట్టాల పైన అవగాహన కల్పించి, విద్యార్థులు ర్యాగింగ్ చేయడం వల్ల కలిగే నష్టాలు తెలియజేసి, అందరూ సామరస్యంగా కలిసిమెలిసి ముందుకెళ్లాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

## నేటి నుంచి ఆటల పోటీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 18,19 తేదీలలో సంతనూతలపాడులో మండలస్థాయిలో ఆటలు పోటీలు. సంతనూతలపాడు ఈనెల 17 సంతనూతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18,19 తేదీల్లో గల రెండు రోజులపాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండల స్థాయిలో క్రీడలు జరగనున్నట్టు ఎంఈఓలు చంద్రమౌలేశ్వర్, వెంకారెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ గురువారం వాలీబాల్, షటిల్ (బ్యాట్మెంటన్), చెస్, యోగ ఆటలు పోటీలు, అదేవిధంగా 19న శుక్రవారం కబాడీ, ఖోఖో,అథ్లెటిక్స్ ఆటల పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ పోటీలకు అండర్ 14, అండర్ 17 బాలబాలికలు అర్హులని ఎస్‌జిఎఫ్ మండల కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు తెలిపారు. వివరాలకు మొబైల్ నెంబర్ 7989440879ను సంప్రదించవల్సిందిగా వారు కోరారు.

## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. టంగుటూరులో బుధవారం మండల వ్యవసాయ అధికారి డి.యుగంధర్ రెడ్డి అధ్యక్షున పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన మేరకు ఎరు వులు నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఎరువులు కావలసిన రైతులు కావలసిన ఎరువుల వివరాలు మీకు అందుబాటులో ఉన్నటువంటి రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి వ్యవసాయ ఉద్యాన సహాయకులను సంప్రదిం చాలని తెలిపారు. యూరియా వాడకాన్ని తగ్గిం చి దానికి బదులుగా నానో యూరియాని వాడు కొనుటకు రైతులు




అలవాటు పడాలని తెలి పారు. ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు నల్ల బర్లీ పొగాకు సాగు చేయకుండా రైతులు అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. రైతులకు పలు సూచ నలు, సలహాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాషిణి, దివ్య, చందు కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి: ఎంపిపి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మం డలంలోని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వప్ననారి.. స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు,జడ్పిటిసి సభ్యురాలు తిరువీదుల ఉదయభాస్కరి బాలాజీ,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి కుమార్ లు పాల్గొని రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 14 ఆరోగ్య సేవలను, స్టాల్స్ ను సందర్శించి వైద్య ఆరోగ్యశాఖ తరపున అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాతృత్వ సంరక్షణ సేవలు, మాతృత్వం మరియు కుటుంబ సంక్షేమం,వ్యాధి నిరోధక టీకాలు మరియు శిశు సంరక్షణ,చెవి ముక్కు కంటి తదితర 14 సేవలను తెలియపరచి అవసరమైన వారికి సేవలు అందించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జి అబ్రహం లింకన్,డాక్టర్ లంకా పవన్ చైతన్య,స్థానిక ప్రజలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: గాయత్రి సమేత విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బల్లికురవలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పంచబ్రహ్మ కుండాత్మకంగా విశ్వకర్మ



మహా యజ్ఞం నిర్వహించారు. ఉదయం నుంచి విశ్వకర్మ సుప్రభాతం, ఉపనిషత్ పారాయణం, పంచామృతభిషేకం, మహాగణపతి పూజ, విశ్వకర్మ పతాకావిష్కరణ, పుణ్యాహావాచనం, కంకణ ధారణ, అఖండజ్యోతి ప్రజ్వలన, మండపారాధన, విశ్వకర్మ పూజ, అగ్నిప్రతిష్ట, పూర్ణాహుతి కార్యక్రమాలు వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాసిల్దార్ రవి నాయక్ పాల్గొని పథకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని విశ్వబ్రాహ్మణ సంఘీయులందరూ కలిసి సృష్టికి మూల పురుషుడు అయిన విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రమేష్చంద్ర శేఖర్ శర్మ, గుంటుపల్లి వీరాచార్యులు, గుంటుపల్లి కోటేశ్వరరావు, చెన్నుపల్లి యామలేశ్వరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతులను చేయడమే స్వశక్తి పరివార్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబంలో అందరు ఆరోగ్యంగా ఉండేందుకే స్వస్ట్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమంను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తహశీల్దార్ షాకిర్ పాషా అన్నారు. కర్లపాలెం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్వస్ట్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గోపినాధ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంను ఆరోగ్యవంతంగా ఉండేందుకు కేంద్రప్రభుత్వం పలు వైద్య పథకాలను అమలు చేస్తుందన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్ట్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలు జిల్లాలో ప్రాథమిక,సామాజిక ఆరోగ్య,ఏరియా ఆసుపత్రి ,ఉప కేంద్రాలలో జరుగుతాయని వివరించారు. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ ,గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి ,సూపరింటెండెంట్ రజని తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ల్యాండ్ పార్సిల్ ఈ పంట పరిధిలోకి రావాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రతి ల్యాండ్ పార్సిల్ ఈ పంట పరిధి లోకి రావాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. అద్దంకి పట్టణం లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా తమ పంటలను నమోదు చేసుకోవాలని, ఈ నెల 30 వ తేదీ వరకు అవకాశం ఉంటుందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం కంది పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యలు సూచించారు. కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు కోటేశ్వరరావు, రేణుక, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు. గోవాడ గ్రామం లో గురువారం శాస్త్రవేత్తలతో కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంనకు మండల రైతులు హాజరుకావాలని తెలిపారు.



## రోగులకు పండ్లు పంపిణీ

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రం చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. దేశ వ్యాప్తంగా చట్టసభలో అమల్లోకి తెచ్చిన జీఎస్టీ సంస్కరణలు మధ్య తరగతి కుటుంబాలకు ఊరట లభించటంతో ప్రధాని నరేంద్రమోదీ, ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సునీత, జిల్లా సెక్రటరీ కోటపాటి కోటేశ్వరరావు, మండల మాజీ అధ్యక్షుడు శివనాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ యల్లాప్రగడ సీతాపతి, మైనార్టీ మోర్చా నాయకులు బేగ్, జక్కా శ్రీనివాస్ యాదవ్, యార్లగడ్డ చింతయ్య. బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్ట్ వృద్ధులకు అన్నదానం

మార్టూరు, మేజర్ న్యూస్: విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్ట్ ముప్పవరం అధ్యక్షుడు సిద్దు వెంకట సుబ్బారావు స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.







# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి రక్ష

## మార్టూరులో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

## ప్రధాని మోదీ జన్మదినోత్సవ సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: ఆడబిడ్డల ఆరోగ్యం కోసమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవ వేడుక సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆసుపత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా రాష్ట్రం, దేశం బాగుంటుందన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో 'పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా మహిళా ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందదాయకం అన్నారు. నేటి నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు అన్ని ప్రభుత్వ వైద్యశాలలో మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరించేలా ప్రణాళికలు అమలు చేస్తుందన్నారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి ఆసుపత్రి కమిటీ వైద్యులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# మహిళా సాధికారతే కూటమి లక్ష్యం

## ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో 'సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్'

## భారీ ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న పట్టణ మహిళలు

## చంద్రబాబు చిత్రపటానికి మహిళల పాలాభిషేకం

## కూటమి శ్రేణుల సమక్షంలో ఘనంగా దేశ ప్రధాని జన్మదిన వేడుకలు





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్.. సూపర్ హిట్‌తో గిద్దలూరు పట్టణంలో మహిళలు సంబరాలు నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయం నుంచి విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపం వరకు వేలాదిమంది మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే, మహిళా కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కేక్ కట్ చేసి కూటమి నాయకులకు మహిళ కార్యకర్తలకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. సభను ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళా సాధికారతే లక్ష్యంగా పాలన సాగిస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సారథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలదుగు బాలయ్య, వైస్ చైర్మన్లు గోడి ఓబుల్ రెడ్డి, తోట మహాలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, బోనేని వెంకటేశ్వర్లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, గోపిరెడ్డి జీవన్ రెడ్డి, కొణతం రంగారెడ్డి, రాష్ట్ర గ్రేనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ కటికే యోగానంద్, రాష్ట్ర ఎడ్యుకేషన్, వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గోనా చెన్నకేశవులు, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, పార్లమెంట్ మహిళా నేత నల్లబోతుల రమాదేవి, తురిమెళ్ల సర్పంచ్ మాదా సుభద్ర, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ హసీన, పట్టణ కౌన్సిలర్లు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీహనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన మాగుంట, దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీహర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో కర్నూల్ రోడ్‌లో గల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్‌లో బుధవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో గోరంట్ల రవికుమార్ కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, మండవ మురళీకృష్ణ, కమిషనర్ వెంకటేశ్వర్లు, శ్రీహర్షిణి విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 19న డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలు

## జిల్లాలో అభ్యర్థులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్







ఒంగోలు, మేజర్‌న్యూస్: మెగా డీఎస్సీలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అమరావతి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఈనెల 19వ తేదీన నిర్వహించే నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాల నుంచి వెళ్ళున్న ఎంపికైన అభ్యర్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ బుధవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జి. సత్యనారాయణ, డీఈవో ఏ.కిరణ్ కుమార్ ఇందులో పాల్గొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి ఎంపికైన 661 మంది అభ్యర్థులను, జోనల్ స్థాయిలో ఎంపికైన ప్రిన్సిపాల్స్, పీజీటీలు, టీజీటీలు 188 మందిని అమరావతి తరలించేందుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ఈ సందర్భంగా సి.ఎస్‌కు వివరించారు. ఒంగోలు నగరంలోని సెయింట్ జేవియర్ హై స్కూల్, ఆగ్నిలియం హై స్కూల్, మంగమూరు డొంకలో ఉన్న రామచంద్ర మిషన్, వెంగముక్కలపాలెంలో ఉన్న క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలకు అభ్యర్థులను ఈనెల 18 సాయంత్రం 4 గంటలలోగా తరలించి 19వ తేదీ ఉదయం 9 గంటల వరకు వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అభ్యర్థితో పాటు అమరావతి వచ్చే ఒక సహాయకునికి కూడా ఈ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బస్సులోనూ విద్యాశాఖ సిబ్బందితో పాటు ఒక పోలీసు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కాగా, గర్భిణులు, బాలింతలను అమరావతికి తరలింపు నుంచి మినహాయింపు ఇవ్వాలని సి.ఎస్. స్పష్టం చేశారు.

# మెగా డీఎస్సీ పారదర్శకంగా నిర్వహించిన కూటమి

## నాడు యువతను నమ్మించి మోసం చేసిన జగన్‌రెడ్డి

## టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏపి టూరిజం ఛైర్మన్ నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పారదర్శకంగా మెగా డీఎస్సీని నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తే, నాడు జగన్ రెడ్డి యువతను నమ్మించి మోసం చేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ధ్వజమెత్తారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని మెగా డీఎస్సీ పారదర్శకంగా నిర్వహించిందని, జగన్ ప్రభుత్వం మాత్రం నిరుద్యోగులను మోసం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించి 150 రోజుల్లో భర్తీ ప్రక్రియ పూర్తిచేయడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం రావడం గర్వకారణమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులకు వయస్సు మినహాయింపు ఇచ్చి అండగా నిలిచామన్నారు. విద్యారంగంలో అవసరమైన ఉపాధ్యాయుల నియామకంతో పాటు స్టూడెంట్-టీచర్ రేషియోను సరిచేయడం వల్లనే పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని వివరించారు. టీడీపీ ప్రభుత్వ చరిత్రాత్మక నియామకాలను ప్రస్తావిస్తూ 2014–2019 మధ్య రెండు డీఎస్సీల్లోనే 18 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, మొత్తం మీద చంద్రబాబు నాయుడు హయాంలో 14 డీఎస్సీల ద్వారా 1.96 లక్షల పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు.

# నానో యూరియాపై రైతులకు అవగాహన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతులు తమ పొలాలలో వేసిన పంటలలో ఎరువులు తక్కువ మోతాదులో వాడిన ఎడల పురుగులు ఆశించ కుండా ఎక్కువ దిగుబడులు వస్తాయని వ్యవ సాయ శాఖ ఏడి అద్దేపల్లి లక్ష్మి రైతులకు సూచి ంచారు. ఈ సందర్భంగా బుధవారం నిజాం పట్నం మరియు అముదాలపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడి అద్దేపల్లి లక్ష్మి మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకరానికి నానో యూరియా 500 ఎంఎల్ బాటిల్ సరిపోతుందని 80 శాతం నత్రజని పంటకు అందుతుందన్నారు పంటపై 8.10 రోజుల వరకు దీని ప్రభావం ఉంటుం దన్నారు. పంట పై నేరుగా పిచికారి చేస్తుందన్నారు. పంట మూలాలకు సులభంగా చేరుతుందన్నారు. యూరియా గుళికల రూపంలోనూ నానో యూరి యా ద్రవరూపంలోనూ ఉంటుందని ఒక్క నానో యూరియా 500 ఎంఎల్ ఒక యూరియా బస్తాకి సమానమని ఆమె తెలిపారు. జడ్పి టిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు ఎరువులు వాడాలని మరియు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తున్నారని చెప్పారు. రైతులందరూ ఈ క్రాప్ తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు, , పి ఎస్ సి ఎస్ సొసైటీ అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్, వీఆర్వో నాగలక్ష్మి, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు పందరబో యిన శ్రీనివాసరావు, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత హీ సేవాలో చిన్ని శ్రీనివాసరావు

అద్దంకి, మేజర్‌న్యూస్: అందరి సహకారంతో పట్టణాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచుదామని స్వచంద్ర డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛత హీ సేవా - 2025 కార్యక్రమం లో భాగంగా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, వరకు వివిధ శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని కమీషనర్ రవీంద్ర తెలిపారు. నాలుగవ వార్డు పరిధిలోని ఎన్ఎస్పి కాలువ కట్టపై చెత్త తొలగింపు మరియు కాలువల శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బలరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు అమృతం

కొల్లూరు, మేజర్‌న్యూస్: తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజనీ అన్నారు.బుధవారం కొల్లూరు హైస్కూల్ ఆవరణలో వైద్య సిబ్బం,ది అంగన్వాడీ సిబ్బంది పోషణ మాసోత్సవ కార్యక్రమంలను ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ రజిని మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు బలమైన పోషకాహారంగా పనిచేస్తాయన్నారు. గర్భవతులు ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పిల్లల ఉబకాయం రాకుండా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లల బరువులు అదుపులో ఉంచుకోవాలన్నారు .కార్యక్రమంలో వైద్యాధికారులు కావ్య,వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు వనజ, నీరజ,ఆదిలక్ష్మి, అపర్ణ, అరుణ, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు. దోనేపూడి సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ ఫజరున్నిసా ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తల్లులకు బాలింతలకు పని సూచనలను తెలియజేశారు. అనంతరం పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'




కురిచేడు, మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు (రె), దర్శి కె. బాలాజీ నాయక్ బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో తెలిపారు. బుధవారం కురిచేడు మండలంలోని భోదనం పాడు, వెంగయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యూరియా ఎక్కువ వాడడం వలన పురుగులు తెగుళ్లు ఎక్కువ వచ్చి దిగుబడి తగ్గుతుందని తెలియజేశారు. అనంతరం రైతుల తోటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు దర్శి కె.బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధించబడిందని, రైతులెవరు నల్ల బర్లీ పొగాకు సాగు చేయకూడదని తెలియజేశారు. అలాగే తెల్ల బర్లి సాగు చేసేటటువంటి రైతులు తప్పనిసరిగా కంపెనీ వారి దగ్గర నుండి అగ్రిమెంట్లు ఉన్న రైతులు మాత్రమే సాగు చేయవలెనని తెలిపారు. ఈ పంట నమోదు వలన కలుగు ప్రయోజనాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.రవీంద్ర, సునీత, గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.



## భట్టిప్రోలు సబ్ స్టేషన్ నూతన ఏఈగా రాఘవేంద్ర

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ నూతన ఏఈ గా బలిజేపల్లి రాఘవేంద్ర బుధవారం సబ్ స్టేషన్ లో బాధ్యతలను స్వీకరించారు.ఈయన రేపల్లె సబ్ ఇంజనీర్ గా పనిచేస్తూ బదిలీపై భట్టిప్రోలు వచ్చారు.గతంలో ఇక్కడ ఏఈగా పనిచేసిన ఎం శాంత కుమారి బాపట్ల ఎస్ సి ఆఫీసుకు కమర్షియల్ ఏఈ గా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఈ రాఘవేంద్రను రేపల్లె డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్యామ్ సుధాకర్ బాబు,రేపల్లె టౌన్ ఏఈ మోర్ల కోటేశ్వరరావు,భట్టిప్రోలు లైన్ ఇన్స్పెక్టర్ తుంగ శ్రీనివాసరావు, భట్టిప్రోలు టౌన్ లైన్మెన్ విశ్వనాథపల్లి శంకర్ బాబు,చుంచు హరికృష్ణ,వెల్లటూరు లైన్మెన్ జె లక్ష్మయ్య, పెదపులివర్రు లైన్మెన్ కే అశోక్ కుమార్,అమర్తలూరు అద్దంకి,మరియు భట్టిప్రోలు సిబ్బంది తదితరులు,సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు.



## ఓలేరు,గొరిగపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని ఓలేరు, గొరిగపూడి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మరియు వ్యవసాయ సాంకేతికయాజమాన్య సంస్థ ఆత్మ వారి సౌజన్యంతో వరి పంటలో సమర్థవంతమైన ఎరువుల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వరి పంటలో రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని సూచించారు. రసాయన ఎరువులు వాడటం వల్ల పంటకు పోషకాలు అందిన తర్వాత అందులోని రసాయనాలు వ్యర్థాల రూపంలో పొలాల్లో కాలుష్యాన్ని కలుగజేస్తున్నాయన్నారు.తద్వారా అలా పండించిన పంటను తీసుకోవడం వల్ల మానవునికి కూడా చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు.రసాయన ఎరువులు బదులుగా జీవ సంబంధ ఎరువులు,పిచికారి చేసుకోవడం వల్ల చాలా వరకు ఈ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చునని,మరియు జీవ సంబంధ ఎరువుల వల్ల ఎలాంటి నష్టము ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భరత మాత ముద్దుబిడ్డ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఓర్పు నేర్పు కృషి పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగి భారతదేశానికి ప్రధాని కావడం పరిపాలనలో ఎలాంటి మచ్చ లేకుండా మూడు పర్యాయాలు భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి తన పాలన దక్షతతో ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న మంచి మనిషి మహోన్నత వ్యక్తి అపర భగీరథుడు ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ నేడు జన్మదిన శుభాకాంక్షలు జరుపుకుం టున్న సందర్భంగా ఆయనకు గిద్ద లూరు నియోజకవర్గ ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ తరఫున హార్దిక శుభాకాంక్షలు తెలుపుతున్నాను ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని అందుకు భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయనకు దీర్ఘాయుష్షును ప్రసాదించాలని అప్పిశెట్టి ఉదయ శంకర్ భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు కోరారు.



## అద్దంకిలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక శింగరకొండలో లక్ష్మీనరశింహా స్వామి, ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు మోదీ పేరుమీద పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అద్దంకి పట్టణంలో బంగ్లా రోడ్డులో గల పార్టీ ఆఫీసునందు కేకు కటింగ్ మరియు నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. తర్వాత స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు బ్రెడ్లు మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. చివరగా పార్టీ కార్యాలయం నందు ప్రజలకు అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, జిల్లా ప్రధానా కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, అద్దంకి మండల అధ్యక్షులు ఈదా చిన శ్రీనివాస రెడ్డి, లక్ష్మీ నరశింహస్వామి దేవస్థాన కమెటీ డైరక్టర్ మంగమూరి సురేష్, గాలం ప్రభాకర్, కొండ్రగుంట శ్రీనివాసరావు, మంచెళ్ళ సుబ్రహ్మణ్యం, తమ్మన శ్రీనివాసరావు, కొత్తమాసు నాగరాజు, రూపాంజలి, రమాదేవి, విశ్వహిందూపరిషత్, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు మరియు భారతీయజనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచితంగా ఔషధాలు పంపిణీ చేసిన రామచంద్రారెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఫార్మా సహకారంతో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వృద్ధులకు ఉచితంగా అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ చంటి పిల్లల నుండి పండు ముసలి వరకు అందరికీ సంక్షేమ పథకాలను అందించిన గొప్పనేత నరేంద్ర మోదీ. ఆయన పుట్టినరోజును ఆడంబరాలకు కాకుండా, ప్రజా సేవకు అంకితం చేస్తున్నారు. మహిళలు, పిల్లల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌కు శ్రీకారం చుట్టారని, అంతటి గొప్పనేత మనకు ప్రధానిగా ఉండటం మన అదృష్టం అన్నారు ఏలూరి. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులతో పాటుగా ఐస్‌క్రీం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. వెంకట రమణ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న మరియు కంది పంటలను సందర్శించి సస్య రక్షణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ యూరియా అవుట్ రీచ్ గురించి రైతులకు అవగాహనా కల్పించి, రైతులకు రైతుసేవా కేంద్రం ద్వారా యూరియా ను పంపిణి చేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఆరోగ్యవంతమైన శిశువు దేశానికి పునాది: సిడిపిఓ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆరోగ్యక రమైన సమాజం నిర్మాణంలో శిశు, చిన్న పిల్లల పోషకాహారం అత్యంత కీలకమని సిడిపిఓ సరోజిని పేర్కొన్నారు. బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ్ మాసం సందర్భం గా కనిగిరి పట్టణంలోని పాతూరు అంగన్వాడీ కేంద్రం నందు శిశు మరియు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే అందించడం, ఆ తరువాత పోషకాహారంతో కూడిన అనుబంధ ఆహారం ప్రారంభించడం చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తుందని వారు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తల్లిదండ్రులకు, సంరక్షకులకు శిశు, చిన్నపిల్లల కోసం అనుసరించాల్సిన ఆహా రపు అలవాట్లు, పరిశుభ్రత, సకాలంలో టీకాలు, రోగనిరోధక శక్తిని పెంచే ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లలకు ప్యాకెట్ ఫుడ్, జంక్ ఫుడ్, ఎక్కువ చక్కెర ఉన్న పదార్థాల వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన అల వాట్లను అలవర్చేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసు కోవాలని అవగాహన కలిగించారు. కార్యక్రమ ంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి, గుడ్ హెల్త్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బోధనేతర పనుల నుంచి తొలగించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను తొలగించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు హనుమంతరావు డిమాండ్ చేశారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో యూటీఫ్ ఆధ్వర్యంలో రణభేరి కార్యక్రమంను నిర్వహించారు. ఈ సం దర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ పీఆర్సీ కమిటీని వెంటనే నియమి ంచాలన్నారు.ఫెండింగ్‌లో ఉన్న 4 డి ఏ బకాయిలను చెల్లించాల న్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటా మన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఫ్ జిల్లా అధ్యక్షులు వినయ్, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు బివి శ్రీనివాస్, గణపతి రెడ్డి,ఇనకొల్లు పోలీసు రావు,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## పోషణ మహా మాసోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: పౌష్టికాహార మహా మాసోత్సవాల్లో భాగంగా మండ లంలోని వీరేపల్లి ఎస్.టి సెంటర్ల నందు పౌష్టికాహారంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ డి.మాధవి లత పాల్గొని మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లల్లు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత బారిన పడకుండా, పిల్లలు ఎదుగుదల ఉంటుందని ఆమె చెప్పారు. ముద్రపాలు, చిరుధాన్యాలు పోషక విలువల గురించి ఆమె వివరించారు. అనంతరం వంటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు కళ్యాణి, నాగరాజని, ప్రసన్న పాల్గొన్నారు.



## పిల్లల ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహదం

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పిల్లలు ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహదపడతాయని అమృతలూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాంచారమ్మ అన్నారు.బుధవారం అమృతలూరు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో నాంచారమ్మ మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలకు తల్లిపాలు ఆరు నెలల వయస్సు వచ్చేవరకు ఇవ్వాలన్నారు. గర్భవతులు బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో పోషణ పదార్థాలు అయిన ఆకుకూరలతో తయారు చేసిన పదార్థాలను అంగన్వాడిలు ప్రదర్శించారు.కార్యక్రమంలో వైద్య అధికారి వెంకటలక్ష్మి, ఏఎన్ఎం మాధవి, పిహెచ్ఎన్ కొండమ్మ, అంగన్వాడి కార్యకర్తలు జ్యోతి, భారతి,మీరాభి, శ్రావణి,కామేశ్వరి ,సరళ దేవి పాల్గొన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులు ఎంతో ఉపయోగం



రేపల్లె, మేజర్‌న్యూస్: స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని మోర్లవా రి పాలెం గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ అన్నారు. బుధవారం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్ సోదరులు శివప్రసాద్ సూచనలతో పంచాయతీ లో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ మాట్లాడుతూ ఈ కార్డులు ద్వారా సూపర్ సిక్స్ పథకాలు ఆరోగ్యశ్రీ ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల పథకాలకు ఈ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయి ప్రతి ఒక్కరు కార్డ్ లు తీసుకొని భద్రం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక శివసదనంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రపంచ నేత మోడీ సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిలుతూ దేశప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకుంటు ప్రత్యేక పూజలతో పాలాభిషేకం నిర్వహించిన కూటమి నేతలు. అనంతరం కేక్ కట్ చేసి ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నేతలు. తెలుగుదేశం పార్టీ మండల ఏరువా.మల్లికార్జున్రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో దేశాభివృద్ధి ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే మోడీజీ సంపూర్ణ ఆరో గ్యంతో క్షేమంగా వర్ధిల్లాలని కోరుతూ ఆల యాల్లో ఆయన పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించి మోడీ చిత్రపటానికి కూటమి నేతలు అభిమానులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగు లకు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ంలో బిజెపి సీనియర్ నేత బొచ్చు మల్లారెడ్డి, అంబటి అల్లు రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ ఏరువా, మల్లికార్జున్రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, బట్టు సుధాకర్ రెడ్డి, ఈదర మల్లయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, షేక్ మాబు, దేవయ్య, బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయాలకు రూ.18,500 ఇవ్వాలని ఎమ్మెల్యేకి వినతి



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు కనీస వేతనము 18500 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ పాఠశాల నాయకులు వై.పుల్లమ్మ కోరారు. ఆయాల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పుల్లమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆయాలుగా పనిచేస్తూ 6వేల రూపాయలు చెల్లించటం జరిగిందని పాఠశాలలో ఉదయము ఎనిమిది గంటల నుండి సాయంత్రం 4. గం వరకు పాఠశాలను, శుభ్రం చేస్తున్నామని ప్రభుత్వ కార్మికులకు గుర్తించి రూ.18500 రూపాయలు ఇవ్వాలని కోరారు.వంద మంది విద్యార్థులకు ఒక్క ఆయాను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం కక్షపూరితంగా ఆయాలను తొలగించటం జరిగిందని వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. గతంలో పెండింగులో ఉన్న వేతనాలను ఆయాలకు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు ఆయా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు పుల్లమ్మ, ఏ.రమణమ్మ పాలపర్తి సుజాత, కే.మనోరమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోదీ 76వ జన్మదిన వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విశ్వ గురువుగా భారత్‌ను ముందుకు తీసుకు వెళుతున్న భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక పిఆర్ కాలనీలో అనాధ ఆశ్రమము సంజీవనిలో అనాధలకు ఫ్రూట్స్, బిస్కెట్స్, ఒక నెల రోజులకు సరిపడిన నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉందని, అంతే కాకుండా భారతదేశాను విశ్వ గురువుగా, చారిత్రాత్మక నిర్ణయాల తో దేశాన్ని అభివృద్ధి పదములో నడిపిస్తున్న మోడీ మరిన్ని పుట్టిన రోజులు జరుపు కోవాలని కోరుకోవడం జరిగింది. ఇటీవల జిఎస్‌టి సవరణకు మోడీకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవనాసి వెంకట రామాంజనే యులు, గుమ్మా రాముడు, కె.చంద్ర మోహన్, మట్టేమల్ల పుల్లయ్య, కె.ప్రవీణ్ గౌడ్, జనార్ధన్, రాచర్ల కాసులు, కొప్పరపు నాగేశ్వర రావు, కొప్పరపు వెంకటేశ్వర్లు, వీర చక్రం, మునగ నూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఈ-పంట నమోదు తప్పనిసరి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేల్ల ముడుపు, ఉమారెడ్డిపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.జోస్నాదేవి పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంటల సాగు చేసిన పొలా లను మరియు రైతులువంటవేయకుండా బీడు గా ఉంచు కున్న ప్రతి సర్వే నెంబర్ ను గ్రామ వ్యవసాయ సహాయ కుల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు ప్రక్రియ ద్వారా రైతులు ప్రభుత్వం వారు అందించే సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారు అని తెలిపారు. రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు అవస రమైన ఎరువులు ఇండెంట్ పెట్టి సరఫరా చేస్తామని తెలి యజే శారు. కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, వీఏఏ వెంక టేశ్వర్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.



## రైతులకు నానో టెక్నాలజీ ఎరువులు లాభసాటి

రేపల్లె, మేజర్‌న్యూస్: నానో టెక్నాలజీ తో తయారు చేసిన నానో యూరియా నానో డీఏపీ మంచి ఫలితాలను అందిస్తాయని మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు సూచించారు బుధవారం మండలంలోని అరవపల్లి నల్లూరు గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొ లం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ నానో టెక్నాలజీ తో తయారు చేసిన నానో యూరియా ల గురించి నానో డీఏపీ గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు అలాగే ఈ సంవత్సరం పంట నమోదు కార్యక్రమం వాటి యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా వివరించారు రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలి పారు. పంట పొలాల పరిశీలనలో భాగంగా నాము అంటే ఆకు మడత పురుగు అక్కడ గమనించడం జరిగింది యాగం పురుగు నివారణకు కాను వేప నూనె సంబంధిత మందులతో పాటు క్లోరిపైరిపాస్ 50 ఈసి లీటర్ నీటికి 2.5 ఏం ఎల్ చొప్పున వాడుకోవాలని తెలిపారు పురుగు ఉధృతి సంబంధించి వాతావరణం అనుకూలంగా లేదు కావున రైతులు అధిక మోతాదులో పురుగుమందులు వాడరాదని సూచనలు చేశారు నల్లూరు గ్రామంలో 19.8 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుమంత్ వి ఏ ఏ సుధీర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఏబిఆర్ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ హానికరమైన రసాయనాల వాడకాన్ని తగ్గించే బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రసాయనశాస్త్ర విభాగాధిపతి బి. కోటేశ్వరరావు అన్నారు.బుధవారం స్థానిక శ్రీ ఏ. బి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రసాయనశాస్త్ర విభాగం, విద్యార్థులలో ఓజోన్ పొర సంరక్షణ ప్రాముఖ్యత పై అవగాహన కలిగించేందుకు ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని అర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రసాయనశాస్త్ర విభాగాధిపతి మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీణత ఫలితాలు వంటి చర్మ క్యాన్సర్లు, కంటి ముత్యబిందు, గ్లోబల్ వార్మింగ్, పంటలు పర్యావరణంపై దుష్ప్రభావాలను వివరించారు. రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు డా. వి.వి. రవీంద్ర 1987లో కుదిరిన మాంట్రియల్ ప్రోటోకాల్ అనే చారిత్రాత్మక అంతర్జాతీయ ఒప్పందం గురించి వివరించారు. ఈ ఒప్పందం ద్వారా ఓజోన్ క్షీణతకు కారణమైన రసాయనాల వాడకాన్ని తగ్గించడానికి ప్రపంచ వ్యాప్తంగా తీసుకున్న చర్యలు, ప్రస్తుతానికి ఓజోన్ పొర పునరుద్ధరణలో వస్తున్న ఉత్సాహపూర్వక ఫలితాలు గురించి తెలియజేశారు. ఐ క్యు ఏసి సమన్వయకర్త డా. ఎం. నరసయ్య మాట్లాడుతూ క్లోరోఫ్లోరో కార్బన్లు, హాలోక్లోరోఫార్మ్‌లు ఇతర హానికర వాయువులు ఓజోన్ కవచాన్ని ఎంత తీవ్రంగా దెబ్బతీస్తాయో వివరించారు. ఈ సమస్యను నియంత్రించేందుకు అవగాహన, విద్య, బాధ్యతాయుత ప్రవర్తన ఎంత ముఖ్యమో ఆయన హైలైట్ చేశారు. విద్యార్థి ప్రతినిధిగా మొదటి సంవత్సర బీఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థిని కె. హర్షిత ప్రపంచ ఓజోన్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి ఈ సంవత్సర థీమ్ గురించి మాట్లాడుతూ సహ విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో



## ఏజీపికి మహిళా నేతల అభినందనలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నూతనంగా ఎంపిక అయిన ప్రముఖ న్యాయవాది బత్తుల రామకోటయ్య ను మహిళా నేతల కలిసి దుశ్శాలువ పూలమాల బొకేతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ లాయర్ గా బాపట్ల జిల్లా టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడిగా పనిచేసి న్యాయవాద వృత్తిలో ఎంతోమంది పేద మహిళ లకు ఫీజు లేకుండా అలాగే తక్కువ ఫీజులతో ఎన్నో మనోవర్తి గృహహింస్పకేసులని వాదించారన్నారు. అందరి చేత మంచి లాయర్ గా పేరు తెచ్చుకున్న ప్రజా న్యాయవాది మరియు అనుభవజ్ఞులైన రామకోటయ్య లాంటి వారికి ఏజీపీ పదవి ఇవ్వడం ఆ పదవికే వన్నెతెచ్చినట్లు అయిందని అన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించటం మంచి పరిణామం అని భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నామన్నారు. కలిసిన వారిలో నాగబోతు సుజాత, సయ్యద్ గౌస, చింతా రమాదేవి, కొలసాని లీలావతి తదితరులు ఉన్నారు.




## న్యాచురోపతి వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: న్యాచురోపతి వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ శాసనసభ్యుల వారికి వినతి పత్రం అందజేసిన న్యాచురోపతి వైద్య విద్యనభ్యసించిన కె. దివ్య జ్యోతి గత కొన్ని సంవత్సరాలుగా న్యాచురోపతి వైద్య ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నాం ఆయుష్ అని పోస్టులు ఇస్తున్నారు కానీ అందులో న్యాచురోపతి పోస్టులు ఇవ్వడం లేదు అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాచురోపతి వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఇండియన్ నేషనల్ పార్టీ యోగ గ్రాడ్యుయేట్స్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ సభ్యురాలు డాక్టర్ కె.దివ్య జ్యోతి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి కూటమి ప్రభుత్వము దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తానని చెప్పారు. ఈ నెల 18న జరిగే అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయం గురించి చర్చిస్తాను అని చెప్పారు. ఈ సందర్భంగా శాసన సభ్యుల వారిని డాక్టర్ కె. దివ్య జ్యోతి దుశాలువా తో సన్మానించారు.

## గొర్రెల దొంగలు అరెస్ట్

### 21 గొర్రెలు, 4పొట్టేళ్ళు, కారు స్వాధీనం



అద్దంకి, మేజర్‌న్యూస్: అంతర్ జిల్లాలోని గొర్రెల దొంగతనాలకు పాల్పడిన నలుగురిని అద్దంకి పోలీసులు బుధవారం సాయంత్రం అరెస్టు చేశారు. ఆమేరకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద చీరాల డిఎస్పి ఎండి మోయిన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్, షేక్ మహమ్మద్ రఫీ, కారంచేడు గ్రామానికి చెందిన మణికంఠ, మార్టూరు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు నలుగురు కలిసి అద్దంకి పరిధిలో రెండు దొంగతనాలు, మార్టూరు, కారంచేడు పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయి ఉన్నాయి. దొంగిలించిన గొర్రెలను కుంకలమర్రు గ్రామంలో ఉంచి అవసరానికి వాటిని అమ్ముతూ జల్సా చేస్తున్నారు.అద్దంకిలో జరిగిన దొంగతనం అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. సంతనూతలపాడు సంతలో గొర్రెలను అమ్మేందుకు తీసుకొని వెళుతుండగా సింగరకొండ సమీపంలో పోలీసులు తనిఖీ చేశారు. వారిని విచారించగా నేరాన్ని అంగీకరించారు. ఆమె అరకు నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్దనున్న 21 గొర్రెలు, నాలుగు పొటేలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 3.72 లక్షలు ఉంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ముద్దాయిలను అరెస్టు చేయడం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అద్దంకి సీఐ సుబ్బరాజు ఎస్సై నరసింహులు సిబ్బంది వసంతరావు అంకమ్మరావు బ్రహ్మయ్యలను అభినందించారు.



## గర్భిణీలు బలమైన పోషకాహారం తీసుకోవాలి: సూపర్వైజర్ అమృతవాణి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గర్భిణీలు తప్పనిసరిగా బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలని వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు.బుధవారం వేమూరు ఏడవ అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాల కార్యక్రమం కార్యక్రమాన్ని అంగన్వాడీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమృతవాణి మాట్లాడుతూ గర్భిణీలు బాలింత దశలో పోషకాహారం తీసుకోవాలని 1000 రోజుల సంరక్షణ అంటే బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు గట్టి పోషకాహారం తీసుకోవాలన్నారు.పోషణ సరిగ్గా లేకపోతే రక్తహీనత కు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.పిల్లలు కూడా పోషకాహారం లోపంగా ఉంటే ఎదుగుదల ఉండదన్నారు.సరైన పోషకాహారం తీసుకున్నట్లయితే తల్లి ఆరోగ్యం మరియు శిశువు శారీరక మానసిక అభివృద్ధి కి తోడ్పడదమే కాక ఎదుగుదల ఆరోగ్యం ఉత్పాదక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి స్వాతి, ఏఎన్ఎం సునీత,అంగన్వాడి కార్యకర్తలు ధనమణి,సరోజిని, రాజకుమారి, రాజ్యలక్ష్మి,రెబ్బమ్మ, మాధవి,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

# అరటి తోటలు పరిశీలన



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని సోమేపల్లిలో కర్పూర చక్కెర కేలి అరటి తోటల సాగును పరిశీలించిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వై గోపీచంద్. ఎర్రగొండపాలెం ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి తోటలను పరిశీలించారు. అనంతరం రైతులతో వారు మాట్లాడుతూ కర్పూర చక్కెరకేళి రకము టిష్యూ కల్చర్ మొక్కలు నాటిన రైతులకు అరటి తోటల పెంపకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధిక దిగుబడికి ఎలాంటి పోషక విలువలు కలిగిన ఎరువులు వాడాలి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పంట ఈనెల ఆఖరుకు పూర్తి చేయాలని రైతులను వారు ఆదేశించారు. మన ప్రాంతానికి 9 రకం టిష్యూ కల్చర్ అరటి మొక్కలు ఉంటాయని మార్కెటింగ్ ఇబ్బంది ఉండదని వారు రైతులకు సూచించారు ఈ విషయాన్నిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరుగుతుందని అరటి మొక్కల సాగును ఈనెలాఖరకు పూర్తి చేయాలని వారు ఆదేశించారు. రైతులు యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాలు, పంటల పంటల గురించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం బొప్పాయి నుండి ద్యూటీ ఫ్రూటీ తయారీ యూనిట్లు పండ్ల నుంచి వివిధ రకాల ఉత్పత్తుల తయారు యూనిట్లకు ప్రభుత్వము 35 శాతం రాయితీ రైతు ఇస్తున్నట్లు వారు ప్రకటించారు. పండ్ల నిల్వలకు ఉపయోగించే కోల్డ్ రూమ్‌లకు కూడా 35 శాతము రాయితీ రైతు ఇస్తున్నట్లు వారు తెలిపారు.



## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: 16 నెంబర్ జాతీయ రహదారి పిడి అనిల్ కుమార్ రెడ్డి, టీంలీడర్ ఆర్ సురేష్ బాబు సూచనల మేరకు సింహపురి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ అమర్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని వీరేపల్లి ఆదర్శ పాఠ శాల నందు విద్యార్థులకు రోడ్డు ప్రమాద నివారణ గురించి అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉలవపాడు ఎస్ఐ అంకమ్మ, కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ హాజరై రోడ్డు ప్రమాదాలు, వాటి వల్ల జరిగే నష్టాలు,సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపరాదని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమ ంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ ప్రభా కర్, ఎస్ఈఎల్ అధికారి శ్రీనివాసులు, టోల్ ప్లాజా మేనే జర్ నాగేశ్వరరావు, పి.ఆర్.ఓ నరసింగరావు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన త్రిపురాంతకంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున, మండలంలోని బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ కూడా భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలన తీరును చూసి ఆయన వైపే చూస్తున్నాయని మల్లికార్జున అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా 30 సంవత్సరాల అనుభవం ఉన్న రాజనీతి గల పాలనా అనుభవం ఉన్న అనుభవం ఉన్న నాయకుడిని ఆయన అన్నారు. భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందు కు తీసుకెళుతున్న గొప్ప నాయకుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా నాయకులు కొండ్రు పిచ్చయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలు కూడా మోడీ పాలన సాగిస్తున్న తీరును ఘనంగా చెప్పుకుంటు న్నార ని అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు అభివృద్ధి వైపు నడిపించగల నాయకు డిని ఆయన అన్నారు. అనంతరం అందరికీ మిఠాయిలు కేకులు పంచారు అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి రోగులకు పాలు, పండ్లు, మిఠాయిలు పంచారు.

## గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: దళితుల్లో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి సల్పిన మహోన్నత నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు తెలియజేశారు.బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేస్ ఫౌండేషన్ కార్యాలయంలో మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేశ అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ శుద్దపల్లి మురళీధర్,గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం (రెడియో బావి)నందు ఉదయం 8గ కాలం నుండి హెూమాలు కలిశారాదన పూజలు నిర్వహించారు. భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు బంగారు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నుంచి విశ్వకర్మ భగవానుడు చిత్రపటం ఊరేగింపుకోలాటలతో ఘణంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు పందిళ్ళపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఈ.చెవిరెడ్డి, యర్రారెడ్డి కృష్ణా రావులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డోజు వేంకటేశ్వరాచారి, కడియాల శేషయ్య ఆచారి, మునులపాటి గంగాధరా చారి, బంగారు వేంకటేశ్వరాచారి, కాయల గురుబ్రాహ్మ చారి,దొడ్డోజు గోవిందయ్య ఆచారి, బాణాల మౌళి ఆచారి, బంగారు వెంకట రమణ చారి తదితరులు పాల్గొన్నారు.



## నల్లబర్లి పొగాకు సాగు చేయరాదు

దొనకొండ, మేజర్ న్యూస్: మండలంలో పొగాకు సాగుచేసే రైతులు నల్లబర్లీ పొగాకు సాగు చేయరాదని దొనకొండ మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్ తెలిపారు మండలంలోని రామాపురం పడమర లక్ష్మీపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఆయన బుధవారం నిర్వహించారు. పొగాకు కంపెనీల నుంచి మీకిచ్చిన అగ్రిమెంట్ ప్రకారం తెల్ల బర్లి పొగాకు నాటుకోవాలని లేదంటే ఇతర పంటలు వేసుకోవాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రైతులు తమ వేసిన పంటలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. యూరియాను అధికంగా వాడుకుండా నానో యూరియాను వాడుకోవాలన్నారు. యూరియాను అధిక ధరలకు అమ్ముతున్నట్లు తమకు సమాచారం ఇస్తే అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.




## టిడిపి నాయకులను సత్కరించిన యువనేత తోట చిన్నా

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి కార్యాలయంలో బుధవారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మండల టిడిపి మాజీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య,పట్టణ టిడిపి అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రిలను ప్రముఖ టిడిపి యువ నాయకులు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు తోటవెంకటరావు(చిన్నా) ఘనంగా సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో టిడిపి అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అదేవిధంగా మండల టిడిపి అధ్యక్షుడుగా భాధ్యతలు చేపట్టిన బొబ్బూరి రమేష్, పట్టణ టిడిపి అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రిలను తోటచిన్న సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో టిడిపిని మరింత అభివృద్ధి చేయడానికి సమిష్టిగా సమన్వయంగా కలిసి పనిచేసి మండలంలో టిడిపిని తిరుగులేని శక్తిగా తయారుచేయడానికి ప్రతిఒక్కరు కంకణం కట్టుకుని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహీతలు బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, బత్తుల వెంకటాద్రి, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి, తోటచిన్న,దొరతిరపతయ్య, బండారు వెంకట రామయ్య, చిన్నావుల శ్రీను, కోటగిరి ప్రసాద్, మౌలాలి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ ఫైల్స్ అమలుపై కసరత్తు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యాలయాలన్నిటిలో ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానం అమలులోకి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకత కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి దస్త్రాన్ని ఆన్ లైన్ లో ఉంచాలని చెప్పారు. డ్వామా కార్యాలయంలో అత్యధికంగా దస్త్రాలు టేబుల్స్ పైనే ఉండడంపై ఆయన ప్రశ్నించారు. మరోసారి పునరావృతం కారాదన్నారు.



ప్రభుత్వ కార్యాలయాల నుంచి కలెక్టర్ కు వచ్చే ప్రతి దస్త్రం ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానంలోనే రావాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాగితం దస్త్రాలు కనిపించరా దన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు. పారిశుధ్యంపై అధిక ప్రాధాన్యతనివాల న్నారు. కలెక్టరేట్ ఆవరణలోకి మారిన జిల్లా సమా చార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నూతన భవనాన్ని పరిశీలించారు. సౌకర్యాలు, సిబ్బందికి మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా కార్యాలయం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయం, జిల్లా ఆడిట్ కార్యాలయం, జిల్లా సహకార శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీ శాఖ, మత్స్య, అగ్ని మాపక, గృహ నిర్మాణ శాఖల కార్యాలయాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఉప కలెక్టర్ లవన్న ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన




తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రజల సమస్యలను చర్చించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు అధికారులు ఎప్పుడూ గైర్హాజరు కావడంపై ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు., జెడ్పిటిసి సభ్యులు మారం వెంకా రెడ్డి అన్నారు. తాళ్లూరులో మండల పరిషత్ సమావేశపు కార్యాలయం నందు బుధవారం ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సూపర్ సిక్స్ తో పాటు మరెన్నో పథకాలను అమలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు సమయపాల పాటిస్తూ కార్యాలయం రావాలని వైస్ ఎంపీపీ యిడమకంటి. వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పూర్తి స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించి వచ్చే మండల సర్వసభ సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో ఎస్ సత్యం మన్నారు. రైతు సమస్య ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మార్వో బీవీ రమణారావు సూచించారు. మండలంలో పలు గ్రామాల్లో జ్వరాలు ఎక్కువగా ఉండటంతో ఆ గ్రామాల్లో వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని అలాగే పారిశుధ్యం పై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముందుగా వచ్చే వ్యాధుల పట్ల సూచనలు సలహాలు ఇవ్వాలని వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి సేవ-2025లో భాగంగా అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛోత్సవ్ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం బాపట్ల పట్టణంలోని 18 వార్డులో గల శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి దేవస్థానం ఆవరణములో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి దేవస్థానం ఆవరణంలో పారిశుద్ధ్య కార్మికులచే ఆవరణనము నందు ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల ల తొలగింపు చేయడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ స్వచోత్సవ్‌లో భాగంగా పట్టణంలోని బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం, పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్ష శిబిరలను ఏర్పాటు చేయడం, క్లీన్ గ్రీన్ ఉత్సవాలను నిర్వహించడం తదితర కార్యక్రమాలను ఇందులో భాగంగా నిర్వహిస్తామాని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్ కరుణా, సచివాలయ పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు, మెప్మా విభాగ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు ఇంటి వద్దకు సరుకులు పంపిణీ చేయాలి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం నందు మండల విజిలెన్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ నందు పౌర సరఫరాల శాఖకు సంబంధించి నిత్యావసర వస్తువుల పంపిణీ గురించి, అంగన్వాడీ కేంద్రాల యందు ఎండిఎం వస్తువుల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం గురించి చర్చించడం జరిగినది. ప్రభుత్వం వారు అందించే పథకాలు ప్రజలకు చేరువవుతున్న పరిస్థితుల గురించి చర్చించడం జరిగినది. 65ం సం వారికి ఇంటి వద్దకు నిత్యావసర వస్తువుల పంపిణీ జరుగుతున్న విధానము గూర్చి చర్చించడం జరిగినది. ప్రతి 3 నెలలకొకసారి మండల విజిలెన్స్ కమిటీ తప్పనిసరిగా సమావేశం కావలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు చైర్మన్‌గా హనుమంతునిపాడు మండల తహసీల్దార్ షేక్ నాగులు మీరా వ్యవహరించారు. ఈ కార్యక్రమము నందు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, జూనియర్ అసిస్టెంట్ రసూల్, హనుమంతునిపాడు మండల ఉడుముల సుబ్బారెడ్డి ఎస్‌డబ్ల్యూఓ రేషన్ షాపుల డీలర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

దొనకొండ, మేజర్‌న్యూస్: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు దొనకొండ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు ఘనంగా నిర్వహించుకున్నారు దొనకొండ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు రోడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో స్కూల్లో పిల్లల మధ్య కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇవాళ దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నటువంటి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు కస్తూర్బా స్కూల్ నందు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతురాజు వెంకట్రామయ్య, బిజెపి నాయకులు దయ్యాల వెంకట్, ఐలూరు శ్రీనివాసరెడ్డి, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు



## పిట్టువారిపాలెంలో 'పొలం పిలుస్తోంది'

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పిట్టువారిపాలెం మరియు బుర్లవారి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పీ.నిర్మలాదేవి మాట్లాడుతూ పంటలకు నానో యూరియా వాడటం వలన మొక్కలకు నేరుగా నత్రజని పోషకం అందుతుందన్నారు. దీనివలన మొక్కలు ఎక్కువగా పెరగడానికి అవకాశం ఉంటుంది అంతేకాక భూమిలో స్థిరీకరించడం, ఇంకిపోవడం లాంటి నష్టాలు ఉండవు. ఎకరాకు అర లీటరు పిచికారి చేయడం వలన నత్రజని మొక్కలకు నేరుగా అందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆత్మ, బిటిఎం జ్యోతి, విఏఏ నీలిమ, సిబ్బంది పావని పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహదం

అమృతలూరు, మేజర్‌న్యూస్: పిల్లలు ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహదపడతాయని అమృత్తులురు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాంచారమ్మ అన్నారు.బుధవారం అమృతలూరు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో నాంచారమ్మ మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలకు తల్లిపాలు ఆరు నెలల వయస్సు వచ్చేవరకు ఇవ్వాలన్నారు. గర్భవతులు బలమైన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారి వెంకటలక్ష్మి, ఏఎన్ఎం మాధవి, పిహెచ్ఎన్ కొండమ్మ, అంగన్వాడి కార్యకర్తలు జ్యోతి, భారతి, మీరాభి, శ్రావణి, కామేశ్వరి ,సరళ దేవి పాల్గొన్నారు.

# హోరా హోరీగా మండల స్థాయి క్రీడా పోటీలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి పర్యవేక్షణలో మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభించారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి.రామా నాయక్ (ఎస్.జి. ఎఫ్ – మండల కోఆర్డినేటర్) తెలిపారు. దోర్నాల మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాల నుండి 450 మంది క్రీడాకారులు ఉత్సాహంగా మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రాతినిధ్యం వహించి తమ ప్రతిభను చాటుతున్నారు. ఈ సందర్భంగాఎం.ఈ.ఓ బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చా రున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్న తాంజలి మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి శరీర ధారుధ్యాని ఎంతో దోహదపడతాయన్నారు. బట్టు రమణారెడ్డి .మాట్లాడుతూ క్రీడలు వినోదమును, ఉత్సాహ మును, సంఘీభావం, స్నేహభా వమును పెంపొం దించుకుం టాయన్నారు. క్రీడాకా రులు గెలుపును – ఓటమిని సమానంగా స్వీకరిం చాలని, ఈ రోజు ఓటమి రేపటి గెలుపుకు నాంది అని అన్నారు.



## ప్రాథమిక వైద్యశాలలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని గోకరాజు నల్లిబోయినవారి పాలెం గ్రామ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ చంద్రిక నిమ్మగడ్డ మాట్లాడుతూ డిఎంహెచ్వో డాక్టర్ విజయమ్మ, ఆదేశాల మేరకు ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు కేంద్రప్రభుత్వం పలు వైద్య పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వ స్వస్త్ నారి స్వశ స్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు జిల్లాలో ప్రాథమిక, సామాజిక ఆరోగ్య,ఏరియా ఆసుపత్రి ,ఉప కేంద్రాలలో జరుగుతాయని అన్నారు. అనంతరం జి ఎన్ పాలెం పిహెచ్సి పరిధిలోని ప్రజలుకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిమ్మగడ్డ చంద్రిక, మాజీ సర్పంచ్ బత్తుల శ్రీనివాసరావు, పమిడి శ్రీనివాసరావు, మండల టిడిపి యువత అధ్యక్షులు దొబ్బకూటి అశోక్ కుమార్, స్టాఫ్, ఆశ వర్కర్లు, చందోలు సిహెచ్‌సి సిబ్బంది కే.నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని మండల ఎంపిడిఓ విజయ అన్నారు. బుధవారం మండలం లోని సంతరావురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండల ఎంపిడిఓ విజయ ఆద్వర్యంలో సంతరావురు పిహెచ్సి వైద్యాధికారి కె. కీర్తి సరోజ్ పర్యవేక్షణలో మహిళ ఆరోగ్యంపై స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇ సందర్భంగా ఎంపిడిఓ ఎన్.విజయ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు మరియు బలమైన కుటుంబాల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ పధకం ప్రారంభించినట్లు తెలిపారు.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు శిబిరాలు నిర్వహించబడతాయన్నారు. వైద్యాధికారి కె.కీర్తి సరోజ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు ఉంటేనే కుటుంబానికి భరోసా లభిస్తుందని ఆ కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందనే లక్ష్యంతో మహిళలకు అన్ని ఆరోగ్య పరిక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంపీడీఓ ఎన్.విజయ,డాక్టర్ కె. కీర్తి సరోజ్ సంతరావూరు పిఎసిఎస్ చైర్మన్ యార్లగడ్డ లక్ష్మి, ఎంపీహెచ్వ యి. వెంకటరమణ, హేచ్ఎస్ శ్రీధర్,హేచ్.వో వరదానం,కె.సత్యనందం, ఎఏన్ఎమ్, అశాలు పాల్గొన్నారు.

# గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన




చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ ఆధ్వర్యంలో చీరాల మండలం, సాల్మాన్ నగర్ పంచాయతీ పరిధిలో పోలేరమ్మ దేవస్థానం వద్ద గల ఎన్‌పిఆర్ విద్యా నెక్స్ట్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు బుధవారం విద్యార్థిని, విద్యార్థులకు చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం వారు గుడ్ టచ్, బాడ్ టచ్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చీరాల వన్ టౌన్ సిఐ ఎస్.సుబ్బారావు శక్తి యాప్ గురించి వివరిస్తూ, ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి తెలియజేయడమే కాక, డ్రగ్స్ వల్ల జరిగే దుష్పరిణామాలు గురించి వివరించటం జరిగింది . ఈ కార్యక్రమంలో చీరాల వన్ టౌన్ సిఐ ఎస్.సుబ్బారావు, శక్తి బృందం ఎస్సై ఏ.హరిబాబు, కానిస్టేబుల్ కే.సుబ్బారావు, ఎన్‌పిఆర్ విద్య స్కూల్ స్కూల్ ఎహెచ్‌ఎం షైక్ అల్లి సాహెబ్, విద్యా డైరెక్టర్ ఎన్ ప్రకాశరావు, ఇతర అధ్యాపాకాబృందం పాల్గొన్నారు.

# సహకార సంఘాల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి




భట్టిప్రోలు,మేజర్ న్యూస్: చేనేత సహకార సంఘాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి సహకార సంఘాలకు చెల్లించవలసిన బకాయిలను తక్షణమే చెల్లించడంతోపాటు చేనేత సహకార సంఘాలకు వెంటనే పాలకవర్గ ఎన్నికలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చేనేత సహకార సంఘాలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త అధ్యయన యాత్ర గురువారం బాపట్ల జిల్లాకు వస్తున్న సందర్భంగా బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా చేనేత పరిశ్రమ సంక్షోభంలో ఊరుకు పోతుండడంతో ఉపాధి కరువైన కార్మికులు అర్ధ ఆకలితో జీవనం సాగిస్తూ ఆకలి చావులకు, ఆత్మహత్యలకు బలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు,కె.వీర మోహన్ రావు,వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకోడానికే ప్రభుత్వం ముందుకు వచ్చిందని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చెప్పారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలో ఎంతమంది రైతులు, ఎంత పంట సాగు చేశారో ఆరా తీశారు. మన జిల్లాలో గోదామల సంఖ్య, వాటిలో నిల్వ సామర్థ్యం, ప్రస్తుతం కొనుగోలు చేసిన పొగాకు నిల్వలపై సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. నిల్వ సామర్థ్యం లేకపోతే పొరుగు జిల్లాలకు వాటిని పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ప్రధాని పుట్టినరోజు వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: భారతదేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బుధవారం బాపట్ల పట్టణంలో స్థానంవారి వీధిలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన చిత్ర పటానికి నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నక్క పేరిరెడ్డి చందోలు శివాలయం ట్రస్ట్ చైర్మన్ పరిమి సాయి హాస్పిటల్ డైరెక్టర్ గుండ్రెడ్డి శ్రీహరి, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ ఎస్ బి ఎస్ జి తిలక్ , సీనియర్ నాయకులు కాముురాజు గడ్డ శ్రీనివాస రావు గుగ్గిలం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలపై ఏపిటిఎఫ్ సందేశాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) చేపట్టిన నిరసన వారం కార్యక్రమం చివరిరోజు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రభుత్వ కార్యదర్శికి మెయిల్ సందేశాలు పంపించారు. ఈసందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లాకార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ పెండింగులో ఉన్న డిఏలను తక్షణమే విడుదల చేయాలని సిపియస్ విధానాన్ని రద్దుచేసి ఓపియస్ విధానం అమలు చేయాలని ఐఆర్ ప్రకటించాలని పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివా సులు, జె.యస్. ఆనంద్ బాబు, షేక్ అహ్మద్, జి.రామకృష్ణ, కె.రామసు బ్బారావు,బత్తుల రవీంద్ర, డి.శ్రీనివాసులు, ఖాజారంతుల్లా, జి.సురేష్, కె.చెన్నయ్య, యన్.గాంధీ, గాలి రవీంద్ర, ఇండ్ల ప్రసాద్, ఎలికా శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఆకతాయిలు ఇబ్బంది పెడితే సమాచారం ఇవ్వండి: సిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: స్కూల్‌కి వెళ్లే సమయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా నాకు చెప్పండి... నేను వాళ్ళ పని పడతానని పట్టణ సీఐ రాంబాబు వసతి గృహ బాలికలకు తెలిపారు. బాపట్ల పట్టణంలోని సమీకృత గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం వసతి గృహ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాఠశాల సమయంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం క్రమశిక్షణ కలిగి ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని చదువుకుని ఉద్యోగం వచ్చే వరకు చదివి ప్రయోజకులు కావాలన్నారు. స్కూల్ కి వెళ్లే సమయంలో రోడ్లు దాటే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని చెప్పారు. స్కూల్ సమయంలోనే కష్టపడి చదివితే మంచి జీవితం ఉంటుందని చెప్పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయ్ కుమార్, కానిస్టేబుల్స్ కాటంరాజు తదితరులు ఉన్నారు.



## 18,19 తేదీల్లో అండర్ 14, 17 టోర్నమెంట్లు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 18, 19 తేదీలలో అండర్ 14 మరియు 17 క్యాటగిరిలలో బాల బాలికలకు టోర్నమెంట్ మరియు సెలక్షన్లు నిర్వహించబడునని స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివనాగేశ్వరరావు మరియు ఎంఈఓ 2 వెంకటరత్నం బుధవారం నాడు నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా 18వ తేదీన మండలంలోని పాఠశాలలకు చెందిన బాలురకు టోర్నమెంట్ కం సెలక్షన్ ఉంటుందని, అలాగే 19వ తేదీన బాలికలకు టోర్నమెంట్ కం సెలక్షన్ నిర్వహించడం జరుగుతుందని, దీనిని గమనించి ఆయా పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు సంబంధిత పీఈటీల ద్వారా విద్యార్థిని విద్యార్థినులను ఆ తేదీలలో కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంకు తీసుకొని కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావుకుసత్కారం

అద్దంకి, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావును అద్దంకి విభిన్న ప్రతిభావంతులు బుధవారం కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కలిసిన వారిలో నిరంజన్, మస్తాన్, ఘంటసాల శ్రీరామకృష్ణ, కూకట్ల రమేష్, వై లక్ష్మి రెడ్డి, శ్రీకాకొల్లి శ్రీనివాసరావు, రాంబాబుఉన్నారు.

## మండల స్థాయి అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందని ఇన్చార్జి ఎంపీడీవో ఎంవి నరసింహా రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత వారం రోజుల నుంచి ఏ ఏ శాఖ అధికారులు అభివృద్ధి పనులు చేపట్టారు వివరాలు సేకరించారు. అయితే ఈ మండలంలో ఎన్ఆర్జిఎస్ పనులు ఏ గ్రామాల్లో చేపడుతున్నారని అసలు చేస్తున్నారా లేదా అని ఎనర్జీస్ ఏపీవో జోష్ణను అడిగి తెలుసుకున్నారు. వెలుగు ఏపీఎంతో మాట్లాడుతూ ఈ మండలంలో ఎన్ని గ్రూపులు ఉన్నాయి ఎన్ని పెండింగ్లో ఉన్నాయి పెండింగ్ లో ఉన్న రుణాలు రికవరీ ఎప్పుడు పూర్తి చేస్తారు అని వివరాలు సేకరించారు. అదేవిధంగా అగ్రికల్చర్‌లో ప్రస్తుతం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ఈ మండలంలో ఏ ఏ పంటలు సాగు చేయుటకు సిద్ధమవుతున్నారని తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం తప్పనిసరిగా చేపట్టాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలియపరిచారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య ఉప కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. తాగునీటి సమస్య ఏమైనా ఏ గ్రామాలైన ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యను పరిష్కారం కోసం ఈ రివ్యూ సమావేశం ద్వారా సులువుగా పరిష్కారం అవుతాయన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల ప్రజలు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని వెలిగండ్ల తెలుగుదేశం మండల అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో జనని చారిటబుల్ ట్రస్ట్, శంకర్ కంటి హాస్పిటల్ ,జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో ఈనెల 20వ తేదీ శనివారం అమరావతి గ్రౌండ్ నందు కంటి వైద్య శిబిరం జరగనున్నది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంపంచుకోవాలని కోరారు. గతంలోని ఏ ఎమ్మెల్యే చేయని మంచి కార్యక్రమాలు మన శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్నందున ప్రజలు అందుకు అనుగుణంగా మెలగాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ మీనిగ కాశయ్య మండల తెలుగుయువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానాజయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## రైతులు ఈ పంట బుకింగ్ చేయించుకోవాలి




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతుసేవా కేంద్ర పరిధిలో రైతులకు యూరియా, నల్ల, తెల్ల పొగాకులు వాడరాదని ఈ అవగాహన కల్పించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి విశ్వనాథ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పైడిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. నల్ల పొగాకు తెల్ల పొగాకు సాగు చేయరాదన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా తెలుసుకోవాలన్నారు. పంటల బీమా మరియు ఇన్సెక్ట్ సబ్సిడి, ధాన్యం కొనుగోలు రద్దీ పొందవచ్చని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

# సైకో టీచర్లను జైళ్ళకు పంపాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న సైకో టీచర్లను జైళ్ళకు పంపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ రాజా బాబును డిమాండ్ చేశారు. బుధవారం నీలం నాగేంద్ర నూతన కలెక్టరు రాజా బాబును ను కలిశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కీచక టీచర్ల లైంగిక వేధింపులు, పోలీసులు, విద్యాశాఖ అధికారుల వైఖరి గురించి కలెక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా నాగేంద్ర కలెక్టరుతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా తురకపాలెంలో మెడికల్ ఎమర్జెన్సీ బర్నింగ్ ఇష్యూ అయితే, ప్రకాశం జిల్లాలో లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినులకు పోలీసులు, విద్యాశాఖ అధికారులు చేస్తున్న అన్యాయం బర్నింగ్ ఇష్యూ అన్నారు. ఒక్క విద్యార్థిని లైంగిక వేధింపుకు గురైందని ఫిర్యాదు చేస్తే, విచారణలో ఐదుగురు విద్యార్థినులు తమపై ముగ్గురు టీచర్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని చెప్పారన్నారు. ఊళ్ళ పాలెం వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజ



రత్తయ్యను కలెక్టర్ తమీం అన్సారియా సస్పెండ్ చేశారన్నారు. చిరుమామిళ్ళ మాధవరావు, ఉలిచి సుబ్బారెడ్డిలు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు నిర్ధారణ జరిగి 50 రోజులు దాటినా, వీరిని ఇంకా సస్పెండ్ చెయ్యలేదన్నారు. డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ నుండి ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించిన సింగరాయకొండ ఎస్సై మహేంద్రపై, డీఈఓ కిరణ్ కుమార్ కలెక్టరుకు ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. గోప్యంగా ఉంచాల్సిన బాధిత విద్యార్థినుల పేర్లను ఎస్ఐ మహేంద్ర డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్‌తో బలవంతంగా రాయించాడన్నారు. గతంలో కారుమంచి

### ప్రభుత్వ పాఠశాలల్లో లైంగిక వేధింపులపై జెసితో విచారణ జరిపించండి

### జిల్లా కలెక్టరుకు దళితనేత నీలం వినతి

జెడ్పీ హైస్కూల్లో దళిత బాలికను వేధించిన అసలైన నిందితుడు వీరపనేని చెన్నకేశవులు అగ్ర కులస్తుడు కావడంతో, ఆ నేరాన్ని ఒక దళిత టీచర్ సుధాకర్ మీద వేసేందుకు పోలీసులు ప్రయత్నించారన్నారు. సుధాకర్ కుటుంబాన్ని ఎస్సై మహేంద్ర మానసిక క్షోభకు గురి చేశారన్నారు. పోక్సో చట్టం కింద సస్పెండ్ అయిన టీచర్లకు, తిరిగి అదే స్కూల్లో లేదంటే సమీప స్కూళ్లలో రీపోస్టింగ్ ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేయాలన్నారు. తప్పు చేసిన టీచర్లను సమర్థించేందుకు టీచర్ సంఘాలు ముందుకు రాలేదని, టీచర్ సంఘాలపై బురద చల్లటం సిగ్గుచేటు అన్నారు. కలెక్టర్ రాజా బాబును కలిసిన వారిలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొటికలపూడి జయరాం, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, పిల్లి మాల్యాద్రి, విసికే పార్టీ అధ్యక్షులు మిడసల ఆదినారాయణ, కసుకుర్తి ఆగమన రాజు, కాకుమాను రవి తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా మోడీ జన్మదిన వేడుకలు

### జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కేక్ కట్ చేసి సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గానుగుపాలెంలో జరిగిన ఈ వేడుకల్లో గాండ్ల కులస్తులందరూ హాజరయ్యి భారీ కేక్ కటింగ్ చేసి అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మోడీకి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా అఖిల గాండ్ల తేలుకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బచ్చల శివప్రసాద్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ మెంబర్స్ చిట్టెం శెట్టి వెంకటకృష్ణరావు, శ్రీనివాసులు, బోయిళ్ల రోషన్ బాబు, ఊటుకూరు ప్రసాద్, వరికుంట సురేష్ బాబు, వరిగుంట రమేష్, బూదాటి బదిరి నారాయణ, దాసరి సుబ్బయ్య, దాసరి సాయి, మాడిశెట్టి వీరాస్వామి, మహిళా సంఘం సభ్యులు మాడిశెట్టి ఫణి




మాధవి, చిట్టెంశెట్టి హారిక, బత్తిని సత్యవతి, చిట్టెం శెట్టి భ్రమరాంబ, గాండ్ల నిర్వాహక కార్యదర్శి సభ్యులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో ద్రావిడ పితామహుడు 'పెరియార్'కు ఘన నివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ద్రావిడ పితామహుడు పెరియార్ గారి జయంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మున్సిపాలిటి కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. తొలుత పెరియార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళాలు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు మాట్లాడుతూ పెరియార్ అంబేద్కర్ ఇద్దరు కలిసి కుల నిర్మూలన, మూడ నమ్మకాలు పై అలుపు ఎరుగని పోరాటం చేసి అంటరానితనం నిర్మూలం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. పెరియార్ గారి జీవిత చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో వైఎస్ భారతి సేవా సమితి అధ్యక్షురాలు పాటిబండ్ల రాజా సులోచన, అణగారిన కులాల ఐక్య వేదిక వ్యవస్థపకులు పేరం శ్రీనివాస రావు, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కౌత్రపు రాఘవరావు,బి. సి సంక్షమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల మల్లికార్జున, ఖాదర్ భాష అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు షేక్ ఖాదర్ భాష, ప్రజా కవి పిన్నిక శ్రీనివాసరావు, బహుజన నాయకులు ఇస్తర్ల శంకర్ బహుజన్, దళిత సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం యలమందబాబు, కులనిర్మూలన పోరాట సమితి మండల కార్యదర్శి అరేథొటి రాంబాబు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి అరేథొటి రామారావు, రాచర్ల అనత, హేతు వాది మద్దలీ రాఘవరావు మాస్టర్,పాలడుగు సుబ్బారావు, కాకుమాను శ్రీను, రావూరి అంకారావు, గొర్రెముచు తిరుపతయ్య, తప్పెట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యాశాలలో ఆరోగ్య శిబిరం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య శాలలో ఈ నెల 18 తేదీ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు త్రిపురాంతకం వైద్యాధికారి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం ద్వారా ఈ కార్యక్రమం జరుగుతుంది తెలిపారు.ఈ అవకాశన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వైద్య శిబిరంలో ముక్యంగా స్త్రీల ఆరోగ్య సమస్యలపై,మనవాళి ఆరోగ్య సమస్యలపై తగు సలహాలు సంప్రదిపులు ఇవ్వడం జరిగితుంది అన్నారు. మండలంలోని త్రిపురాంతకం, దుపాడు, అన్నసముద్రం అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాలలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు గ్రామాల్లో వున్నా విలేజ్ క్లినిక్ లలో ఈ కార్యక్రమం నిర్వహిచడం జరుగుతుంది అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి బి.వి.కృష్ణారెడ్డి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్వార్టర్లీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పర్యవేక్షించి పరీక్షల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంను పరీక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఆయన వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాఅకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ ఆఫీసర్ సుబ్బారెడ్డి ఉన్నారు.






## ఉపాధి సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి : ఏపీఓ

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉపాధిహామీ పథకం క్షేత్రస్థాయి సహాయకులు సిబ్బంది బాధ్యతగా పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని మండల ఏపీఓ శ్రీనివాసనాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో సాంకేతిక సహాయకులు,క్షేత్రస్థాయి సహాయకులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ మండలంలో ప్రతిపంచాయితీ పరిధిలో 25ఇంకుడు గుంతలు నిర్మించాలని అదేవిధంగా ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద మంజూరైన పండ్లతోటల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుని రైతులు త్వరితగతిన పండ్లతోటల సాగుచేసేలా చూడాలని అంతేకాకుండా ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి మంచిపేరు తీసుకురావాలని ఏపీఓ సూచించారు. ఈ సందర్భంగా పెదగోగులపల్లె గ్రామంలో పండ్లమొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసనాయక్, ఫీల్డు అసిస్టెంట్లు, టెక్నీకల్ అసిస్టెంట్లు సిబ్బంది ఉన్నారు.

## భారతదేశానికి గుర్తింపు తెచ్చిన మోడీ



దర్శి మేజర్‌న్యూస్: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కడియాల టిడిపి యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ ఆదేశాలతో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శత్రు దేశాలను సైతం గడగడలాడించి ప్రపంచ దేశాల్లో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి నరేంద్ర మోడీ అని కొనియాడారు అలాగే ఆంధ్రప్రదేశ్ కూడా ప్రత్యేక నిధులు ఇచ్చి అమరావతిని గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా మనకు సహాయ సహకారాలు అందించాలని కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న టైంలో ఆంధ్రప్రదేశ్ సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూర్పు వెంకటాపురం సొసైటీ అధ్యక్షులు దామా కృష్ణ.. నీటి సంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ వెలుగొండ రెడ్డి నాయకులు కొండలు. గోవింద్ రెడ్డి. ఎలమందరెడ్డి. నారాయణ తదితరులు పాల్గొన్నారు

## బ్రౌన్ ఫోర్ బెల్టులు సాధించిన చిన్నారులు

### లిటిల్ కరాటే ఛాంపియన్లను అభినందించిన ఏఎంసి చైర్మన్



పొదిలి, మేజర్ న్యూస్ : రాజు కరాటే సెంటర్ నందు బుధవారం కరాటే మాస్టర్ చిన్న రాజు ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో తగరపు సుహానా, తగరపు రోహన్‌లు బ్రౌన్ ఫోర్‌బెల్ట్‌లు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్ మాట్లాడుతూ కరాటే శారీరక ధారుడ్యం, మానసిక ఉల్లాసానికి తోడ్పడుతుందన్నారు. కరాటేలో చిన్నారులకు శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ చిన రాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.గత రెండు సంవత్సరాలుగా రాజు మాస్టర్ వద్ద కరాటేలో శిక్షణ పొంది అనేక టోర్నమెంట్లలో మెడల్స్ సాధించి నేడు బ్రౌన్ బెల్ట్ లు సాధించి వారి తండ్రి ఉద్యోగ బదిలీపై వెళుతున్నందున లిటిల్ కరాటే ఛాంపియన్ లను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో పి ఎం పి డాక్టర్ భరత్ చంద్ర ,కరాటే ఇన్స్ట్రక్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 19న వైకాపా మెడికల్ కళాశాల సందర్శన

### పాత్రికేయులు సమావేశంలో అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానం ద్వారా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల వైకాపా ఈనెల 19వ తేదీన విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల సందర్శన కార్యక్రమం చేపట్టడం జరిగిందని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ అన్నా రాంబాబు బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా ఉచిత విద్య వైద్యం పేదలకు అందించాలని, 1923 వ సంవత్సరంలో ఆంధ్ర వైద్య కళాశాలను ఏర్పాటుచేశారని, అప్పటినుండి రాష్ట్రంలో 12 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, 2019 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి నూతనంగా 17 ప్రభుత్వ వైద్యశాలలు తీసుకురావడం జరిగిందని, వాటిలో 5 వైద్యకళాశాలలో తరగతులు ప్రారంభమయ్యాయని, అందులో భాగంగా మార్కాపురం వైద్య కళాశాలలో కూడా తరగతులు ప్రారంభించేందుకు అనుబంధ వైద్యశాల అవసరం మేరకు మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు 475 బెడ్లు పెంచి తరగతులు నిర్వహించడానికి వైకాపా ప్రభుత్వం అప్పుడు వస్తువులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇక్కడి ప్రాంత ప్రజలు వర్షాధారంతోనే ఆధారపడి కార్పొరేట్ వైద్యము చేయించుకుని స్తోమత లేదని వైద్యశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని పేద విద్యార్థులకు వైద్య విద్య అందే విధంగా చూడాలన్నారు. పీపీపీ విధానం పట్ల వైకాపా ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన వైద్య కళాశాల సందర్శన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలతో ఇబ్బందులు పడుతున్న కరేడు గ్రామస్తులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో నెలరోజుల నుండి ప్రతిరోజు 5,6 గం టలు కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాంపు దగ్గర కేబుల్ కట్ అయిందని ఎలక్ట్రికల్ అధికారులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఈ స మస్యను ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా గంటల తరబడి కరెంట్ లేకుండా చేస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.

## ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం పై శిక్షణ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంపై వాలంటీర్లకు బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో ఈశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిరాక్షరాసులను అక్షరాస్యులుగా మార్చేందుకే ఉల్లాస్ కార్యక్రమం వచ్చే ఏడాది మార్చి వరకు జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలకు రాయటం చదవడం నేర్పించాలన్నారు. సూపర్వైజర్ ఆర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే అక్షరాంధ్ర కేంద్రాల ద్వారా నిరక్షరాశులకు చదవటం, రాయడం నేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎం సుధాకర్‌రావు, ఏపీవో బులేన్ రావు, సీసీలు సాయిలు, రమేష్, మండల సమైక్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, పొదుపు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటలకు తగిన మోతాదులో ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అంబవరం, బొడావులదిన్నె గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించిన ఏఓ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఓ పి.మధుబాబు, అంబవరం సర్పంచ్ కొండూరు కొండయ్య,ఏఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వాస్తుశిల్పి,విశ్వబ్రాహ్మణుల గురువు విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లాఉపాధ్యక్షుడు వడ్లమాని నారాయణాచారి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ ఇతర దేవతామూర్తులకు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మండల పరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ దైవిక వాస్తుశిల్పి హిందూదేవుడు అయిన విశ్వకర్మ స్వయంభూగా అదేవిధంగా ప్రపంచ వాస్తు సృష్టికర్తగా పరిగణించబడి అపురూపమైన శిల్పాలు అందంగా నిర్మించిన మహనీయులు విశ్వకర్మ అని అదేవిధంగా అద్భుతమైన ఆయుధాలు తయారు చేసి దివ్యవడ్రంగిగా పేరుగాంచినట్లు రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా ప్రకటించి నిర్వహించినట్లు అన్నారు. కార్యక్రమంలో బొబ్బూరిరమేష్,బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, సర్పంచ్ శ్రీరాంపద్మావతి,చెరుకుపల్లె వెంకటరెడ్డి, కె.వెంకట కొండయ్య, బత్తుల వెంకటాద్రి, జె.లక్ష్మీదేవి,పెద్దమ్మతల్లి అర్చకులు కేశవచారి, వి.నారాయణాచారి, పి.రంగారావు, శ్రీను, రాములు ,పలువురు స్థానిక విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ పోషణ మసోత్సవాలు ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో ప్రారంభించిన రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు కార్యక్రమం బుధవారం మండలంలోని డిజిపేట అంగన్వాడీ కేంద్రం నందు ప్రారంభించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త సరళ, వైద్య సిబ్బంది బాలకోటయ్య పోషణ మాసోత్సవాలు ప్రారంభించి అనంతరం బాలింతలు గర్భవతులు మహిళలు పోషక పదార్థాలు కలిగిన ఆకుకూరలు కోడిగ్రుడ్లు అదేవిధంగా చిరుధాన్యాలు పిండి పదార్థాలు తీసుకోవాలని అదేవిధంగా రక్తహీనత లేకుండా పోషకవిలువలు కలిగిన పదార్థాలు తీసుకుని శక్తివంతంగా ఆరోగ్యవంతంగా ఉండాలని కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు నెలరోజుల పాటు పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు తల్లిదండ్రులు, స్థానికులు ఉన్నారు.

## జగన్‌ను కలిసిన విజయభాస్కర్ రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్:మండల పరిధిలోని పెదగొల్లపల్లి గ్రామానికి చెందిన స్టేట్ ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాల యంలో పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల ఢిల్లీలో ఐటీ వింగ్ చేపట్టి విజయవంతం చేసిన "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం గురించి వివరించిన స్టేట్ ఐటీవింగ్ అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, స్టేట్ ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి. ఈసందర్భంగా జగన్మోహన్‌రెడ్డి రాబోయే రోజుల్లో చేపట్టవలసిన పలు కార్యక్రమాల గురించి చర్చించి దిశా నిర్దేశం చేశారు.

## భైరవకోన దేవస్థానం హుండీ ఆదాయం రూ.5,39,521లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోన దేవస్థానం హుండీల ఆదాయం 5,39,521 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి తెలిపారు.బుధవారం ఉదయం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది హుండీల లెక్కింపు చేపట్టారు. ఈసందర్భంగా 27-02-2025 నుండి 17-09-2025 వరకు అనగా ఆరునెలల పదిరరోజులుకు 5,39,521 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఇఓ వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## జిల్లా నూతన కలెక్టర్‌ను కలిసిన బిసి సంక్షేమ సంఘం బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా నూతన కలెక్టర్ పి. రాజాబాబును ప్రకాశం జిల్లా బిసి సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిని కలెక్టర్‌కు అందజేశారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బిసి రిజర్వేషన్లు, బీసీ కుల గణన, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, జనభా దామాషా మేరకు ఓబీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అంటూ కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, ఓబిసి సబ్ ప్లాన్, ఆ మేరకు ప్రత్యేక బడ్జెట్, నోడల ఏజెన్సీల ద్వారా సక్రమ అమలు, రాజధానిలో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలేల స్మృతి వనం ఏర్పాటులను వివరిస్తూ ప్రభుత్వానికి పంపాలని వినతిని కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులుతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె హాజీజ్, జిల్లా అధికార ప్రతినిధి పి.నాగరాజు, మార్కాపురం అధ్యక్షులు రాజేష్‌కుమార్, యర్రగొండ పాలెం అధ్యక్షులు వీరయ్య, జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు బాలయ్య, అధికార ప్రతినిధి సుబ్బారావు, ఉపాధ్యక్షులు రాజు, బిసి నాయకులు టి.శ్రీనివాసరావు, టి.లక్ష్మీ నారాయణ, శివ నాగేశ్వరరావు, వి. బాలకృష్ణ, వి.బ్రహ్మయ్య, టి.నాగరాజు, వి.సూర్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టుల నోటిఫికేషన్ విడుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: దివ్యాంగుల బ్యాక్ పోస్టుల నోటిఫికేషన్ జీవో విడుదల చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నోటిఫికేషన్ విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్ వలి కోరారు. ఆ మేరకు బుధవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని కలిసి విన్నవించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి అర్హులైన దివ్యాంగులు బ్యాక్ లాక్ పోస్టుల నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంలో జాప్యం చేసిందని,కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నా నోటిఫికేషన్ జారీ చేయలేదన్నారు. ఇప్పటికైనా దివ్యాంగుల నోటిఫికేషన్ జారీ చేసే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టుల జీ.వో జారీ చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం ఇటీవల జరిగిన సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్‌లో అర్హులైన దివ్యాంగులు కొంతమంది నష్టపోయారన్నారు. సదరం సర్టిఫికెట్ జారీ విషయంలో అనుభవం కలిగిన డాక్టర్ల చేత వైకల్య నిర్ధారణ పరీక్షలు చేపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కందుల దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండుల కృష్ణ, సయ్యద్ రజాక్ తదితరులు ఉన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన బైక్
### – యువకుడికి తీవ్ర గాయాలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని సానికవరం సమీపంలో రోడ్డు ప్రమాదం మూడు రోజులుగా ఆగి ఉన్న లారీ వెనుక బైక్ ఢీకొనడంతో కిన్నెర సునీల్ (25) తీవ్ర గాయాలు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 108 సిబ్బంది పెద్దదోర్నాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# వికసిత భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు

**ఉమా మనోవికాస కేంద్రంలో సంబరాల్లో కల్యాణ్ చక్రవర్తి – వికసిత భారత్ ట్రస్ట్ తరపున విద్యార్థులకు సాయం**





ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోడి 75వ పుట్టిన రోజు వేడుకలను డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ కో – కన్వీనర్, వికసిత భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఈ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. వికసిత భారత్ లక్ష్యంగా భారతదేశాన్ని ప్రగతి పథంలో నడుపుతున్న గొప్ప దార్శనికుడు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోడి అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ప్రధాని మోడి పుట్టిన రోజు వేడుకలను ఒంగోలులోని ఉమా మనోవికాస కేంద్రంలోని విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఎన్ ఎస్‌కేసి వికసిత భారత్ ట్రస్ట్ తరపున మనో వికాస కేంద్రానికి నీళ్లు నిల్వ చేసుకునే సింటెక్స్ ఓవర్ హెడ్ ట్యాంకర్‌ని అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా జనరల్ సెక్రటరీ అమరసింహం, జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, ఒంగోలు మండలం – 5 అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ, మండలం – 5 జనరల్ సెక్రటరి జె. కొండలస్వామి, ప్రిన్సిపల్ మాణుకొండ ఈశ్వరరావు, కో ఆర్డినేటర్ రమణమ్మ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్లంతా మోడీకి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హామీల అమల్లో కూటమి ప్రభుత్వ మరో ఘనత: డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి



పిట్లవానిపాలెం, మేజర్‌న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం మరో ఘనత సాధించింది. టీడీపీ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటే టీడీపీ అని మరోసారి నిరూపితమైంది. నేడు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీకి కార్యరూపమిచ్చి హామీ పరిపూర్ణం చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వందే.గత ప్రభుత్వం దగా డీఎస్సీతో నిరుద్యోగుల్ని వంచిస్తే.. లోకేశ్ మెగా డీఎస్సీతో వారి కలలు నిజం చేశారు. 100కు పైగా న్యాయ వివాదాలను అధిగమించి కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేయడం అసామాన్యం.. అని తరసాధ్యం. యువత కలలు నిజం చేసిన ఘనత కూటమి ప్రభుత్వందే.ఏటా మెగాడీఎస్సీ అమలు చేస్తానని చెప్పిన గత ప్రభుత్వం ఐదేళ్ల అధికారంలో ఒక్కటి కూడా నిర్వహించలేదు. 1994 నుంచి నేటివరకు టీడీపీ హయాంలోనే రాష్ట్రంలో 2లక్షల (1,96,219) టీచర్ పోస్టులు భర్తీకావడం చారిత్రాత్మక మైలు రాయి అనే చెప్పాలి. నాడు-నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన గత ప్రభుత్వ అనాలోచిత విధానాల స్థానంలో లోకేశ్ ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలు రాష్ట్ర విద్యారంగాన్ని జాతీయ స్థాయిలో పురోగమింప చేస్తున్నాయి. విద్యారంగాన్ని వృద్ధి చేయడమంటే పాఠశాలలకు రంగులు వేయడం కాదని, భావిభారత పౌరులైన చిన్నారుల ప్రతిభా పాటవాలను పెంపొందించడమనే సత్యాన్ని లోకేశ్ అక్షరాలా నిజం చేశారు.. ప్రాథమిక స్థాయి నుంచే విద్యాబోధనలో నూతన పాఠ్యాంశాలు, సాంకేతిక విద్యకు ప్రాధాన్యమిస్తూ చిన్నారుల జీవితాలను సన్మార్గంలో నడిపిస్తున్నారు. ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించే క్రమంలో గతప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు బదుల విద్యావిధానం స్థానంలో లోకేశ్ 9 బదుల విధానాన్ని ప్రవేశపెట్టారు. విద్యవిలువ తెలిసిన వ్యక్తి కనుకే, రాష్ట్ర విద్యారంగం లోకేశ్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచే దిశగా ముందుకు సాగుతోంది. మెగా డీఎస్సీ విజేతలకు అభినందనలు తెలుపుతూనే ఎంపిక కాని అభ్యర్థులు దిగులుపడొద్దని తాను మాటిచ్చినట్లుగా ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఈసారి అవకాశాన్ని అందుకోడానికి మరింత పట్టుదలతో సిద్ధం కావాలని మంత్రి లోకేష్ యువతకు పిలుపునిచ్చారు అని డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలిపారు.



## పేదలకు రక్షణ కవచంలా స్మార్ట్ రేషన్ కార్డులు
### స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అక్రమాలకు చెక్
### మండలంలో 12,919 స్మార్ట్ కార్డుల పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, పేదలకు అన్ని అవసరాలకు ఉపయోగపడే విధంగా రైస్‌కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్ ఉండే స్మార్ట్ కార్డులను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు కూటమి నాయకులు పేర్కొన్నారు.బుధవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కొండ్రగుంట శ్రీహరి, అబ్దుల్‌కలాం ఆజాద్, నక్కల వీర రాఘవులు, కోకి ఉదయ భాస్కర్ రెడ్డి, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామ సుబ్బారావు, దేవతోటి నాగరాజు సమక్షంలో సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్లకు స్మార్ట్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ తహశీల్దార్ జె.ప్రభాకరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అత్యంత పగడ్బందీగా రేషన్ అక్రమాలను అరికట్టేలా స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించిందన్నారు. మండలంలో 12,919 స్మార్ట్ కార్డులను పంపిణీ చేసున్నట్లు వెల్లడించారు.ఇ కార్యక్రమంలో వాటుపల్లి ఏడుకొండలు, గొల్లపోతు వెంకటేశ్వర్లు, షేక్ జిలాని, పెద్దసింగు ఏడుకొండలు, భయ్యా సతీష్,ఏసు నారాయణ, తోగరు దుర్గ, దండ్రుప్రోలు బాలరాజు, దండ్రుపోలు తిరుపతరావు, పట్టాభి వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన్ అమృత మహోత్సవ్ 2.0



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మంగమూరు రోడ్డులో ఉన్న ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో బుధవారం రక్తదాన్ అమృత మహోత్సవం 2.0 కార్యక్రమాన్ని నవ్యబ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై. సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ మూర్తి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా. హర్ష ప్రీతమ్ దేవ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. రాజేంద్రబాబు, పి. నీలిమ, పి. రవితేజ, ఎస్‌కె నిరూషా, అధ్యాపకులు జోసఫ్, వైస్ ప్రిన్సిపల్ టి. రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపక, సిబ్బంది, నవ్య బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా "విశ్వకర్మ భగవాన్" జయంతి మహోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణములోని ఇసుకవాగు సెంటర్‌లో వేంచేసియున్న శ్రీ కామాక్షమ్మ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం యందు 12వసారి శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికి పట్టణంలోని విశ్వబ్రాహ్మణులు భక్తులు అందరూ మరియు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొని స్వామివారి పతాక ప్రతిష్ట, పంచ కలశ పూజ, యజ్ఞ మహోత్సవం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ సభ్యులు సానల మల్లికార్జున, యద్దనపూడి వీర బ్రహ్మం, పోతకమూరి మల్లికార్జున, లంకెనపల్లి నాగ బ్రహ్మం, చెల్లూరు దుర్గాప్రసాద్, నూతలపాటి వేదాంతి, కొలకలూరి వెంకటాచారి, ఆచారపు జానకిరామ్, పోతకమురి శేష బ్రహ్మం, వందలాదిగా భక్తులు హాజరై కార్యక్రమంను దిగ్విజయంగా నిర్వహించారు.